ప్రజాశక్తి
శుక్రవారం 10 మే 2024 12 పేజీలు
గుంటూరు పల్నాడు

పల్నాడు జిల్లా రాజుపాలెం మండలం కోటనెమలిపురిలో వైసిపికి చెందిన జెడ్‌పిటిసి డి.సునీతరెడ్డి భర్త శ్రీనివాసరెడ్డి మిల్లులో పట్టుబడిన మద్యం సీసాలు

ప్రలోభాల ఎర!

డబ్బు,మద్యం పంపిణీ ప్రారంభం - ముగిసిన పోస్టల్ ఓట్ల పోలింగ్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

పోలింగ్ తేదీ సమీపిస్తుండటంతో ఓటర్లను ఆకట్టుకునేందుకు అభ్యర్థులు వివిధ రూపాల్లో తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నారు. ఎన్నికల సంఘం అధికారుల పరిశీలన జరుగుతున్నా రహస్యంగా అభ్యర్థుల తరుపున కొన్ని బృందాలు ఓటర్లను ఆకట్టుకునేందుకు డబ్బు పంపిణీని ఇప్పటికే ప్రారంభించారు. జిల్లాలో గురువారం ఫ్లైయింగ్ స్క్వాడ్‌లు ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనకు సంబంధించి నిర్వహించిన తనిఖీల్లో ఇప్పటి వరకూ మొత్తం రూ.3,64,11,311ల విలువైన నగదు, మద్యం ఇతర వస్తువులు సీజ్ చేశారు. కానీ భారీ ఎత్తున మద్యం,డబ్బు పంపిణీ కొనసాగుతోంది.

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో పది నియోజకవర్గాల్లో డబ్బు విపరీతంగా ఖర్చు చేస్తున్నారు. ప్రధాన పార్టీలకు ఈ ఎన్నికలు జీవనర్మణ సమస్యగా మారడంతో ఎట్టిపరిస్థితుల్లో గెలవాలన్న తాపత్రాయంతో ఓటర్లకు ఎర వేస్తున్నారు. పోస్టల్ ఓట్లను తమకు అనుకూలంగా మార్చుకునేందుకు ఒక్కో ఓటుకు రూ.2 వేల నుంచి రూ.3 వేల వరకు ఉద్యోగులకు అందించారు. కొంత మంది ఉద్యోగులు డబ్బు తీసుకునేందుకు నిరాకరించారు. డబ్బు తీసుకున్న వారి నుంచి రశీదు తీసుకునే పద్ధతిలో కొన్నిపోలింగ్ కేంద్రాల్లో బ్యాలెట్‌పై తమ పార్టీకి ఓటు వేసినట్టు ఫొటో తీసి పెట్టాలని అధికార పార్టీ నాయకులు కొన్ని నియోజకవర్గాల్లో షరతుపెట్టారు. పోలింగ్ కేంద్రంలోకి సెల్‌ఫోన్ అనుమతించరాదని, సెల్‌ఫోన్ బయట డిపాజిట్ చేయాల్సి ఉండగా ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడంతో చాలా మంది ఓటు వేసిన బ్యాల్‌ట్‌ను ఫోటోలు తీయడం కన్పించింది. గుంటూరు ▶ 4లో

రూ.4,61,500 నగదు, ఇతర వస్తువులు సీజ్

ప్రజాశక్తి-గుంటూరు

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనకు సంబంధించి గుంటూరు జిల్లాలో ఫ్లైయింగ్ స్క్వాడ్ తనిఖీలు గురువారమూ కొనసాగాయి. గుంటూరు పశ్చిమ నియోజకవర్గం పరిధిలో రూ.42,500 నగదు, మంగళగిరి నియోజకవర్గంలో రూ.87,500 నగదు, గుంటూరు తూర్పు నియోజకవర్గంలో రూ.2,96,500, తాడికొండ నియోజకవర్గంలో రూ.35 వేల విలువైన వస్తువులు సీజ్ చేశారు. జిల్లాలో ఇప్పటి వరకూ మొత్తం రూ.3 కోట్ల 64 లక్షల 11 వేల 311 విలువైన నగదు, మద్యం ఇతర వస్తువులు సీజ్ చేశారు.

నేడు గుంటూరుకు డి.రాజా, సీతారాం ఏచూరి

మల్లయ్యలింగం భవన్‌లో ఇండియా బ్లాక్ పార్టీల బహిరంగ సభ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఇండియా బ్లాక్ పార్టీల బహిరంగ సభ స్థానిక మల్లయ్య లింగం భవన్‌లో శుక్రవారం ఉదయం 10 గంటలకు జరుగుతుందని సిపిఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి గురువారం తెలిపారు. కాంగ్రెస్, వామపక్షాలు, ఆప్, ప్రజాతంత్ర శక్తులు పర్చిన సిపిఐ గుంటూరు పార్లమెంటు అభ్యర్థి జంగాల అజయ్‌కుమార్‌ని గెలిపించాలని కోరుతూ బిఆర్ స్టేడియం నుంచి ర్యాలీ, అనంతరం బహిరంగ సభ ఉంటాయని తెలిపారు. సభకు డిసిసి అధ్యక్షులు లింగంశెట్టి ఈశ్వరరావు అధ్యక్షత వహిస్తారని, ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి హాజరవుతారని తెలిపారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఎ.గఫూర్, పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్‌వలి, సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు ప్రసంగిస్తారని తెలిపారు.

భారీగా మద్యం స్వాధీనం

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి మండలంలో పట్టుబడ్డ మద్యం, నిందితులతో పోలీసులు

పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో పోలీసులు గురువారం భారీగా మద్యం స్వాధీనం చేసుకున్నారు. సత్తెనపల్లి పట్టణ పోలీసులు, సెబ్ అధికారులు తనిఖీలు చేపట్టగా 1812 మద్యం బాటిల్స్‌ను పట్టుబడ్డాయి. ఓటర్లకు పంపిణీ చేసేందుకు మద్యాన్ని తీసుకెళుతున్నారనే సమాచారం మేరకు సత్తెనపల్లి పట్టణ పోలీసులు బుధవారం రాత్రి వాహనాలను తనిఖీ చేయగా ఆటోలో 1515 క్వార్టర్ మద్యం బాటిల్స్‌ను గుర్తించి సీజ్ చేశారు. పట్టణంలోని విక్టరీ బార్ నుండి ద్విచక్ర వాహనాలపై మద్యం బాటిల్స్ తీసుకెళుతున్న ఇద్దర్ని సత్తెనపల్లి సెబ్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. మూడు గోతాల్లో వున్న 297 మద్యం బాటిల్స్‌ను, రెండు ద్విచక్ర వాహనాలను సెబ్ సిఐ హెచ్.శ్రీనివాసులు స్వాధీనం చేసుకున్నారు. సత్తెనపల్లి పట్టణంలోని నాగన్నకుంట ప్రాంతానికి చెందిన మారెళ్ల మహేష్, కాకుమాను హృదయ రాజును అరెస్టు చేశారు. ▶ 4లో

పాతబస్టాండ్ వద్ద స్థల పరిశీలనలో పోలీసులు, అధికారులు

నేడు మంగళగిరికి సిఎం జగన్ రాక

ప్రజాశక్తి - మంగళగిరి

ఎన్నికల ప్రచారంలో భాగంగా వైసిపి అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం మంగళగిరికి రానున్నారు. ఉదయం 10:30 గంటలకు స్థానిక పాత బస్టాండ్ సెంటర్లో ఎన్నికల ప్రచారం బహిరంగ సభలో ఆయన మాట్లాడతారని నాయకులు తెలిపారు. వైసిపి తరపున గుంటూరు ఎంపీ అభ్యర్థి కిలారి రోశయ్య, మంగళగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మురుగుడు లావణ్య విజయాన్ని కాంక్షిస్తూ సభ నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో సభ నిర్వహణ ప్రదేశాన్ని ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, పోలీస్ ఉన్నతాధికారులు గురువారం పరిశీలించారు. హెలిప్యాడ్ స్థలం కోసం నిడమర్రు రోడ్డులోని ఖాళీ స్థలాన్ని, రైలుగేటు వద్ద గల డంపింగ్ యార్డ్ స్థలాన్ని పరిశీలాఇంచారు. పరిశీలనలో అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావు, డీఎస్పీ రవికాంత్, పట్టణ సిఐ ఎం.శ్రీనివాసరావు, రూరల్ సిఐ వెంకటరావు పాల్గొన్నారు.

గొడవలు పెట్టుకుంటే నేరుగా జైలుకే : పల్నాడు ఎస్పీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పోలింగ్ కేంద్రాల వద్ద చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పల్నాడు జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ హెచ్చరించారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని పోలీస్ కార్యాలయ ఆవరణలో నర్సరావుపేట రూరల్, రొంపిచర్ల పోలీస్‌స్టేషన్ల పోలీస్ అధికారులు, సమస్యాత్మక గ్రామాలకు చెందిన వారితో గురువారం మాట్లాడారు. వివాదాలకు పోవద్దని, ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా, శాంతియుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు అందరూ సహకరించాలని కోరారు. చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పలు గ్రామాల్లోని అనుమానితులను ఇప్పటికే బైండోవర్ చేశామని, ఎవరైనా గొడవలు, అల్లర్లు, కొట్లాటల్లో పాల్గొంటే నేరుగా జైలుకు పంపుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో నరసరావుపేట రూరల్ సిఐ మల్లికార్జునరావు, రూరల్ ఎస్సై రోశయ్య, రొంపిచర్ల ఎస్సై పాల్‌రవీంద్ర పాల్గొన్నారు.

గుంటూరు జిల్లాలో 95.38 శాతం పోస్టల్ బ్యాలెట్లు పోలింగ్

ప్రజాశక్తి-గుంటూరు : ఎన్నికల్లో పాల్గొనే సిబ్బందికి గత ఐదు రోజులుగా నిర్వహించిన పోస్టల్ బ్యాలెట్ గురువారం ముగిసింది. జిల్లాలో 20755 పోస్టల్ బ్యాలెట్లకుగాను 19,798 ఓట్లు (95.38 శాతం) పోలయ్యాయి. తొలుత ప్రకటించిన షెడ్యూలు ప్రకారం ఈనెల 5 నుండి 8వ తేదీ వరకూ పిఒలు, ఎపిఒలు, ఓపిఒలు, పోలీసు, అత్యవసర సేవలు సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ నిర్వహించారు. అయితే ఉద్యోగ సంఘాల కోరిక మేరకు 9వ తేదీకి గడువు పొడిగించి పోలింగ్ నిర్వహించారు. జిల్లాలో చివరి రోజైన గురువారం పోస్టల్ బ్యాలెట్‌లో తాడికొండ 148, మంగళగిరి 179, పొన్నూరు 101, తెనాలి 193, ప్రత్తిపాడు 107, గుంటూరు పశ్చిమ 114, గుంటూరు తూర్పు 145 ఓట్లు పోలయ్యాయి.

12 లో

చట్ట సభలకు కమ్యూనిస్టులను గెలిపించండి

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేసే వరకు పోరాటం : సిపిఎం అభ్యర్థి జొన్నా శివశంకరరావు - సిపిఎం శ్రేణుల విస్తృత ప్రచారం

2400 మంది దళితులపై దాడులు : జవహర్

ప్రజాశక్తి - వినుకొండ

వైసిపి ఐదేళ్ల పాలనలో దళితులపై దాడులు పెరిగాయిని, ఇప్పటివరకు 2400 దాడులు, హత్యలు, అత్యాచారాలు దుర్మార్గాలు జరిగాయని మాజీ మంత్రి జవహర్ విమర్శించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. దళితులపై దాడులు, దుర్మార్గాలు అఘాయిత్యాలు జరుగుతుంటే జగన్‌రెడ్డి దగ్గర ఉన్న దళిత నాయకులు మాట్లాడరని, వాళ్లకు కావాల్సింది పదవులు, కుర్చీలేనని అన్నారు. దళితుల ప్రాణాలకు రక్షణ కావాలన్నా, సంక్షేమం కావాలనా, అభివృద్ధి జరగాలన్న చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలన్నారు. చంద్రబాబు హయాంలో ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు కేటాయించి ఎస్సీ కాలనీల్లో అభివృద్ధి పనులు చేశామని చెప్పారు. ఎస్సీ కార్పొరేషన్లకు నిధులు రావాలన్నా, ఎస్సీలకు స్కిల్ డెవలప్మెంట్ జరగాలన్నా భూమి కొనుగోలు పథకం రావాలన్నా చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే చర్చీలు కూల్చుతారని, పాస్టర్లపై దాడి చేస్తారని చేస్తున్న ప్రచారం వైసిపి నేతల రాజకీయ స్వార్థమేనన్నారు. ఆయనవెంట టిడిపి వినుకొండ నియోజకవర్గ పరిశీలిలకలు ఎం.శివప్రసాదరావు, ఎంఆర్‌పిఎస్ నియోజకవర్గ అధ్యక్షులు రాజశేఖర్ ఉన్నారు.

కూటమి అధికారం చేపట్టాక సమస్యలన్నీ పరిష్కరిస్తాం : పుల్లారావు

ప్రజాశక్తి - చిలకలూరిపేట

రానున్నది కూటమి ప్రభుత్వమేనని, ఆధికారం చేపట్టాక నియోజకవర్గంలోని సమస్యలన్నీ పరిష్కరిస్తామని ఎన్‌డిఎ కూటమి తరుపున చిలకలూరిపేట టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పత్తిపాటి పుల్లారావు అన్నారు. స్థానిక పండరిపురంలోని టిడిపి కార్యాలయంలో టిడిపి పోలింగ్ ఏజెంట్లు, బూత్ ఏజెంట్లతో గురువారం సమావేశమయ్యారు. కూటమి గెలిచాక, అమృత పథకం ద్వారా ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా నీరిస్తామని, బియ్యం మాఫియా పై కఠిన చర్యలు తీసుకుంటామని, టిడ్కో ఇళ్ల సక్రమంగా పంపిణీ, సదుపాయాలు మెరుగుపరుస్తామని, బైపాస్ రోడ్ పూర్తి చేస్తామని ఆటో నగర్‌ను అభివృద్ధి చేస్తామని, పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ, పరిశ్రమల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. మూతపడిన ఎత్తిపోతల పథకాలపూర్తి స్థాయిలో పునరుద్ధరిస్తామన్నారు. 100 వడకల హాస్పిటల్ పూర్తి వసతులు కల్పింస్తామన్నారు. కళా ప్రాంగణాన్ని నిర్మిస్తామన్నారు.

వైసిపిని వీడి టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - విజయపురిసౌత్

మాచర్ల నియోజకవర్గంలో అభివృద్ధి జరగాలంటే మార్పు రావాలని, ఆ మార్పు బ్రహ్మారెడ్డి గెలుపుతో సాధ్యమవుతుందని పలువురు నాయకులు పేర్కొన్నారు. నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన 80 కుటుంబాల వారు వైసిపిని వీడి టిడిపిలో చేరారు. వీరిని మాచర్లలోని టిడిపి కార్యాలయంలో ఎన్‌డిఎ కూటమి తరుపున టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి టిడిపి కండువాలు కప్పి ఆహ్వానం పలికారు. తనుకు ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని, తాగునీటి కష్టాలను తీరుస్తానని బ్రహ్మారెడ్డి చెప్పారు.

సార్వత్రిక సమరానికి ఇక మూడ్రోజులే!

ఎమ్మెల్యే అభ్యర్థులు శ్రీనివాసరెడ్డి, అరవిందబాబు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం హోరాహోరీగా సాగుతోంది. నరసరావుపేట పార్లమెంట్, అసెంబ్లీ స్థానంపై వైసిపి, ఎన్‌డిఎ కూటమి, కాంగ్రెస్ పార్టీల నాయకులు ముమ్మర ప్రచారం చేపట్టారు. పోలింగ్‌కు రెండ్రోజులే మిగిలి ఉంది. శనివారం సాయంత్రం 5 గంటలతో ప్రచార గడువు ముగుస్తుంది. ఈ లోగా ప్రచారాన్ని మరింత ఉధృతంగా చేయాలని ఆయా పార్టీలు ప్రణాళికలు సిద్ధం చేశాయి. ఇప్పటికే వైసిపి అధినేత సిద్ధం పేరుతో చేపట్టిన బస్సు యాత్ర పల్నాడు ముగిసింది. ప్రకాశం జిల్లా నుండి వినుకొండ వచ్చిన బస్సు యాత్ర రొంపిచర్ల మీదుగా పిడుగురాళ్ల చేరుకొని పిడుగురాళ్లలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశారు. అనంతరం పెదకూరపాడు, తాజాగా రెండ్రోజుల క్రితం మాచర్లలో సభ ఏర్పాటు చేశారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ప్రజాగళం, సంసిద్ధం అంటూ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల ప్రచారంలో భాగంగా పర్యటిస్తున్న నేపథ్యంలో శుక్రవారం పల్నాడు జిల్లాలో శు క్రవారం పర్యటిస్తారని భావించినా అది రద్దయింది.

నరసరావుపేట నియోజకవర్గంలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆయన భార్యడాక్టర్ సుస్మితతో వైసిపి డాక్టర్స్ అంటూ 20 మందికిపైగా పట్టణానికి చెందిన వైద్యులు, ద్వితీయ శ్రేణి నాయకులు సైతం గోపిరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ నెల రోజుల నుండి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. హ్యాట్రిక్ విజయం సాధింస్తానని గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి చెబుతున్నారు. టిడిపి అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవిందబాబు, ఆయన భార్య సుధారాణి, కుమారుడు ఆదిత్య కోడలు ప్రణవి, కుమార్తె అమూల్యలు పట్టణంలో టిడిపికి చెందిన వైద్యులు బృందాలుగా ఏర్పడి ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు. 2004 నుండి నాలుగుసార్లు జరిగిన ఎన్నికలలో రెండుసార్లు కాంగ్రెస్, రెండుసార్లు వైసిపి విజయం సాధించగా టిడిపి వరుసగా పరాజయం పాలైంది. ఐదేళ్లుగా వైసిపి అరాచకాలు తట్టుకొని కార్యకర్తలకు అండగా ఉన్న తనను గెలిపించాలని కోరుతూ అరవిందబాబు ప్రచారం చేస్తున్నారు. అసెంబ్లీతోపాటు పార్లమెంట్ స్థానంలోనూ తమ పార్టీ విజయం సాధిస్తుందని ఆయన అంటున్నారు.

ఎంపీ అభ్యర్థులు శ్రీకృష్ణదేవరాయలు, అనిల్‌కుమార్ యాదవ్

గ్రామాల్లో రాజకీయ చిచ్చు పెడుతున్న బొల్లా : జీవీ

ప్రజాశక్తి-ఈపూరు

పచ్చటి గ్రామాల్లో రాజకీయ చిచ్చు పెడుతూ గొడవలను ప్రోత్సహిస్తున్న బొల్లా బ్రహ్మనాయుడుకు ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయని ఎన్‌డిఎ కూటమి తరుపున వినుకొండ ఎమ్మెల్యే అభ్యర్థి జీవి ఆంజనేయులు అన్నారు. మండలంలోని ఎ.ముప్పాళ్లలో టిడిపి నాయకులు, మాజీ సర్పంచి మోదుగుల నరసింహారావు కారును దగ్ధం చేయటంతో గ్రామాన్ని జీవీ ఆంజనేయులు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధ్వంశాలు, అరాచకాలు సృష్టించి అధికారం చేపట్టాలని వైసిపి చూస్తోందని అన్నారు. ఈ గ్రామం మహాత్మా గాంధీ నడవాడిన గ్రామమని, ప్రశాంతంగా ఉండే గ్రామంలో రాజకీయ గొడవలు ప్రేరేపిస్తున్నారని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ గ్రామం వైసిపి పాలనలో గంజాయి హబ్‌గా మారిందని, బొల్లా అనుచరులు సొసైటీని అడ్డం పెట్టుకొని రూ.కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. అధికార పార్టీకి తొత్తులుగా పోలీసులు వ్యవహరిస్తున్నారని, కారు తగలబెట్టిన దుండగులను వెంటనే గుర్తించి చర్యలు చేపట్టాలని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు ఆర్.జగ్గారావు, బాలయ్య, కె.చంద్రరావు, ఐ.హనుమయ్య, పి.వెంకటరావు, జి.శ్రీనివాసరావు, బి.కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజలను టిడిపి భయపెడుతోంది : రజిని

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఎన్నికల్లో పోలింగ్ శాతాన్ని తగ్గించేందుకు టిడిపి ప్రజలను భయపెడుతుందని వైసిపి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి విడదల రజిని విమర్శించారు. 39, 44 డివిజన్లలో గురువారం ఆమె గుంటూరు లోక్‌సభ స్థానం వైసిపి అభ్యర్థి కిలారి రోశయ్య, ఎమ్మెల్సీ అప్పిరెడ్డి, ఎమ్మెల్యే ముస్తాఫా తదితరులతో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. కృష్ణబాబు కాలనీ, గుజ్జనగుండ్ల తదితర ప్రాంతాల్లో ప్రచారంలో రజిని మాట్లాడుతూ ఓటమి భయంతో టిడిపి నాయకులు మహిళలపై దాడులు చేసి, వారిని పోలింగ్‌కు రాకుండా చేయాలని కుట్రలు పన్నుతున్నారని అన్నారు. మాచర్లలో ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి భార్యపైనా, నల్లజర్లలో రాష్ట్ర హోం మంత్రి తానేటి వనితపైనా దాడులకు పాల్పడటం ఇందులో భాగమేనన్నారు. ఎన్నికల్లో న్యాయబద్ధంగా గెలవలేమనే భయంతోనే టిడిపి అడ్డదారులు తొక్కుతోందని, వారెన్ని కుటిల యత్నాలు, కుతంత్రాలు చేసినా ప్రజలు వాటిని భగ్నం చేసి తీరుతారని అన్నారు. కిలారు రోశయ్య మాట్లాడుతూ వైసిపి విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరని స్పష్టం చేశారు. అమలు చేయని మేనిఫెస్టోలు విడుదల చేసి చంద్రబాబునాయుడు మరోసారి మోసం చేయడానికి ఎన్నికల సమయంలో ముందుకు వచ్చారని తెలిపారు. ఆయన హామీలను ప్రజలెవరూ నమ్మబోరని పేర్కొన్నారు. శాసనమండలి విప్ లేళ్ల అప్పిరెడ్డి మాట్లాడుతూ సంక్షేమపథకాలు వైసిపిని గెలిపిస్తాయన్నారు. ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం మాట్లాడుతూ చంద్రబాబు జిమ్మిక్కులు ప్రజలందరికీ తెలుసనని చెప్పారు. ఆయనతోపాటు ఆయన దుష్టచతుష్టయం ఎంతగా దుష్ప్రచారాలు చేసిన వ్యర్థమేనన్నారు. ఈ ఎన్నికల్లో వైసిపి గెలుపు ఖాయమన్నారు. ఎమ్మెల్యే మద్దాలి గిరిధర్ మాట్లాడుతూ 14 ఏళ్లలో సృష్టించలేని సంపద ఇపుడు సృష్టిస్తారా అని ప్రశ్నించారు. 14 ఏళ్ళ కూడా రాష్ట్ర ప్రభుత్వ ఖజానాలో రెవెన్యూ లోటే అని ప్రభుత్వ రికార్డులే చెబుతున్నాయని అన్నారు. ప్రస్తుతం డిజిటల్ యుగంలో చంద్రబాబు మాయమాటలు నమ్మేంత పిచ్చివాళ్లు ఎవరూ లేరన్నారు. మాజీమంత్రి రావెల కిషోర్ బాబు, డిసిసిబి చైర్మన్ లాలుపురం రాము మాట్లాడారు.

పేదల చెంతకు ప్రభుత్వ వైద్యసేవలు : నూరిఫాతిమా

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

పేదలకు నాణ్యమైన వైద్య సేవలను వారి ఇంటి ముగింటకు తీసుకువచ్చిన ఘనత తమ ప్రభుత్వానికి దక్కుతుందని వైసిపి తూర్పు నియోజకవర్గం అభ్యర్థి నూరిఫాతిమా తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా రామిరెడ్డితోట, ప్రకాష్ నగర్ తదితర ప్రాంతాల్లో గురువారం స్థానిక కార్పొరేటర్ యట్ల రవితో కలిసి ఎన్నికల ప్రచారంలో ఆమె పాల్గొన్నారు. ఇంటింటి ప్రచారం నిర్వహించారు. జగనన్న సురక్ష ద్వారా ప్రతి ఒక్కరికి ఉచితంగా పరీక్షలు చేయించి మందులు అందించామని, ఫ్యామిలీ డాక్టర్ విధానం ద్వారా ప్రతి పేదవాడి గడపకు మెరుగైన వైద్యం అందిస్తున్నామని తెలిపారు. అవ్వ తాతలకు ఒకటో తేదీన పెన్షన్ రావాలన్నా, మళ్లీ ప్రతి నిరుపేద గడపకు సంక్షేమ పథకాలు చేరాలన్నా వైసిపిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అశోక్ ,జీవన్ మాస్టర్, యూసుబ్, గౌస్, నూరుల్లా రామయ్య చెన్నయ్య పాల్గొన్నారు. అంతకు ముందు ఆమె గుంటూరు బార్ అసోసియేషన్‌లో న్యాయవాదులతో సమావేశమయ్యారు. గుంటూరు లోక్‌సభ అభ్యర్థి కిలారి రోశయ్యతో కలిసి ఎమ్మెల్యే అభ్యర్థి నూరిఫాతిమా న్యాయవాదుల సమస్యలపై మాట్లాడారు. న్యాయవాదులకు ఇళ్ల స్థలాలు కేటాయించే విషయాన్ని సీఎం దృష్టికి తీసుకువెళ్తామన్నారు. గుంటూరు బార్ అసోసియేషన్‌కు తమవంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తామన్నారు. గత ఐదేళ్లలో లా నేస్తంతో పాటు న్యాయవాదుల సంక్షేమ నిధికి రూ. 100 కోట్లు ఫండ్ ఇచ్చిందని గుర్తు చేశారు. ల్యాండ్ టైటిలింగ్ చట్టం వలన ప్రజలకు మేలు జరుగుతుందని చెప్పారు. ఈ చట్టం విషయంలో న్యాయవాదుల సలహాలు సూచనలు తీసుకుంటామన్నారు. ప్రజాసేవ చేయాలనే గొప్ప ఆలోచనతో రాజకీయాల్లోకి వచ్చామన్నారు. న్యాయవాదులందరూ జగన్‌కు అండగా ఉండాలని కోరారు. కిలారి రోశయ్య మాట్లాడుతూ ల్యాండ్ టైట్లింగ్ యాక్టుపై అపోహలు మాత్రమే ఈ చట్టం ద్వారా వాస్తవ భూ యజమానులకు పూర్తిస్థాయిలో హక్కు ధృవీకరణ పత్రాలు వస్తాయన్నారు. బార్ అసోసియేషన్ నాయకులు కాసు వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏరులై పారుతున్న మద్యం, డబ్బులు, విందు భోజనాలు

ప్రజాశక్తి- మంగళగిరి

మంగళగిరి నియోజకవర్గం లో ప్రధాన పార్టీలైన అధికార, ప్రతిపక్ష టిడిపి అభ్యర్థులు తరఫున ఓటర్లకు డబ్బు వెదజల్లుతున్నారు. మద్యం వేరులై పారుతుంది. ప్రతి ఓటరుకు డబ్బు, మద్యం సీసాలను అందించాలని ఉద్దేశంతో వీధి వీధినా, వార్డ్ వార్డున పంపిణీ కార్యక్రమం జరుగుతుంది. ఒక్కొక్క రకంగా ఓటు విలువ ఉంటుంది. ఓటుకు పదివేల రూపాయలు నుండి 3000 రూపాయల వరకు పంపిణీ చేస్తున్నారు. సుమారుగా ఇరు పార్టీలు 200 కోట్ల రూపాయలు పంపిణీకి చేస్తున్నట్లుగా సమాచారం. మంగళగిరి నియోజకవర్గంలో 2,92,000 ఓట్లు ఉన్నాయి. పోస్టల్ ఓటు 5000 రూపాయలు చొప్పున పంపిణీ చేశారు. ఆయా ప్రాంతాన్ని బట్టి ఓటరు నమ్మకాన్ని బట్టి డబ్బు ఎంత అడుగుతారు అనే విధంగా కొన్నిచోట్ల ఓటుకు 5000 రూపాయలు, మరి కొన్నిచోట్ల 4000 రూపాయలు, మరికొన్నిచోట్ల 3000 రూపాయల చొప్పున పంపిణీ చేస్తు న్నారు. పట్టపగలే ఆయా పార్టీల కార్యకర్తలు పంపిణీ చేస్తున్నారు. ఎన్నికల అధికారులు, పోలీసుల అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్లు ఎన్ని తిరుగుతున్నప్పటికీ పంపిణీ మాత్రం అరికట్టలేకపోతున్నట్లు విమర్శలు వస్తున్నాయి. అభ్యర్థుల ప్రచారం సందర్భంగా విందు భోజనాలు ఏర్పాటు చేస్తున్నారు. కొన్నిచోట్ల భోజనాలు అందకపోతే వెను తిరిగి పోతున్నారు. మంగళగిరి అసెంబ్లీ నియోజ కవర్గం రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందడంతో ఇక్కడ నుండి ఎలాగైనా గెలవాలని ఉద్దేశంతో ప్రతిపక్ష పార్టీ, అధికార పక్ష పార్టీ అభ్యర్థులు ప్రయత్నాలు చేస్తున్నారు.

ప్రజాశక్తి-తాడేపల్లి : రాజధాని ప్రాంతంలో ఓటు కాస్టిలిగా మారింది. ముఖ్యమంత్రి నివాసం ఉంటున్న తాడేపల్లిలో అధికార వైసిపి పేదవాడి ఓటు హక్కు ధర రూ.4 వేలుగా నిర్ణయించింది. ఆ మేరకు మంగళ, బుధవారాల్లో వివిధ వార్డుల్లో ఆ పార్టీ కార్యకర్తలు ఇళ్ల వద్దకు వెళ్లి ఓట్లు కొనుగోలు చేస్తున్నారు. ఒక్కో ఓటుకు రూ.4 వేలు ఇచ్చి ఇంట్లో ఉన్న ఓట్లు మొత్తం తమకే వేయాలని కోరుతున్నారు. ఒక్క తాడేపల్లి పట్టణంలోనే రూ.20 కోట్లు ఖర్చు పెట్టేందుకు వెను కాడటంలేదు. రాజధాని అమరావ తిలో భాగమైన మంగళగిరి నియోజ కవర్గం అత్యంత ఖరీదైన నియోజకవర్గంగా మార్చేశారు. గత ఎన్నికల్లో ఇక్కడ ఓటు ధర రూ.2 వేలు పలికింది. బుధవారం టిడిపి కూడా పంపకాలు మొదలు పెట్టింది. వారు ఇచ్చినట్లే వీరు కూడా రూ.4 వేలు చొప్పున ఓటర్లకు పంచుతున్నారు. తాడేపల్లి పోలీస్‌స్టేషన్‌కు 50 అడుగుల దూరంలో ఈ పంపకాలు జరుగుతున్నా నిఘా వర్గాల జాడేలేదు. పోలీసులు కూడా అటువైపు కన్నెత్తి చూడటంలేదు. మంగళగిరి నియోజకవర్గంలో రెండు ప్రధాన పార్టీలు రూ.300 కోట్లు వరకు ఖర్చు పెట్టేందుకు సిద్ధమయ్యాయి. ఫ్లైయింగ్ స్క్వాడ్‌లు, స్పెషల్ బ్రాంచి పోలీసులు, ఎన్నికల అధికారులు, రాష్ట్ర , జిల్లా పోలీసు ఉన్నతాధికారులు ఇప్పటికైనా డబ్బులు పంపకాలపై నిఘా పెడతారా! స్వేచ్ఛగా తమకు నచ్చిన వారికి పేదలు ఓటు వేసుకునే అవకాశం కల్పిస్తారా!!

IN THE COURT OF THE HONOURABLE ADDITIONAL CIVIL JUDGE: SENIOR DIVISION; NARASARAOPET
DEBTOR INSOLVENCY PETITION NO. 22 OF 2024

Between:
Julakanti Rama Krishna ..... Petitioner
and
Chebrolu Phani Kumar.. and others ..... Respondants

1) Chebrolu Phani Kumar S/o Surya Prakasha Rao, Business, age 48Y, Residing CSP Complex, Kakumanu Bazaar, Narasaraopet town, Mandal, Palnadu.
2) Gopavarapu Mohan Rao son of Venkateswarlu, Business, age 47y, residing at KPHB Road, Indo Fortuner, 4th floor, Hyderabad town, and CCC limits, Telengana State.
3) Gopavarapu Srinivasa Rao s/o Venkaateswarlu, Business, age 53 y, residing at Door No.3-5. Rama Talkies Road, Macherla town, Mandal, Palnadu district.
4) Kanamarlapudi Satyanarayana s/o Anjaneyulu, Business, age 52 y, residing at Door No.1-85 Kanaparru village, Nadendla Mandal, Chilakaluripet, Palnaud Dt.
5) Kanamarlapudi Srinivasarao s/o Anjaneyulu, Business, age 49 y, residing at Door No.175, Kanaparru village, Nadendla Mandal, Chilakaluripet, Palnaud Dt.
6) Kanamarlapudi China Venkateswarlu s/o Anjaneyulu, Business,age 42 y, residing at Flat No.302, Golden Homes, Ramireddypet,Narasaraopet town, Mandal, Palnadu Dt.
7) Julakanti Mallikarjuna Rao s/o Subbarao, Business, age 53 y, residing at By pass Road, Surya Towers, Flat No.403, Narasaraopet town, Mandal, Palnadu Dt.
8) Desi Rajini Kumar s/o Narasimharao, Business, aged 41 y, residing at Pulupulavari Street, Narasaraopet town, Mandal, Palnadu District.
9) Vutukuri Srinivasa Rao s/o Satyanarayana, Hindu, Business, age 42 y, residing at near Krishna Residency, near Current Office, Narasaraopet,town, Mandal, Palnadu Dt.
10) Vema Venkateswara Rao s/o Ramarao, Business, aged 42 years, residing at Balaji Arcade, Flat No.303, Prakash Nagar, Narasaraopet town, Mandal, Palnadu Dt.
11) Kanamarlapudi Pedda Venkateswarlu, son of Anjaneyulu, Business, aged about 46 years, residing at Barampet, By Pass Road, Narasaraopet town, Mandal, Palnadu Dt.
12) Madadugu Harnadh Babu son of Nageswara Rao, Business, aged about 44 years, residing at near Railway Station. Vasavi Nagar, Piduguralla town, Mandal, Palnadu Dt.
13) Reddy Jwala Srinivasa Rao, son of Adi Narayana, Business, aged about 38 years, residing at Narasaraopet town, Mandal, Palnadu Dt.
14) Kunagu Sankar Rao son of Mohana Rao, Business, aged about 42 years, Goggula Sita Raamayya Nagar, By Pass Road, Narasaraopet town, Mandal and JCJC, Palnadu Dt.
15) Kota Prabhakar s/o Sankararao, Business, aged about 44 years, Vandana Textiles, Market Centre, Narasaraopet town, Mandal, Palnadu Dt.
16) Sannidhi Venkata Subbarao, son of Venkatrao, Business, aged about 45 years, residing at Door No.4-1-66, Flat No.503, Sai Towers, Narasaraopet town, Mandal, Palnadu Dt:
17) Pabbathi Satya Kumar s/o Ravi Kumar, Business, aged 58 years, r/o Door No.4-1-66, Pathuru, Venkata Siva Sai Towers, Flat No.403, Narasaraopet town, Mandal, Palnadu Dt.
18) Kukutla Jaya Krishna, son of Krishna Rao, aged 52 years, Business, r/o Door No.4-1-66, Pathuru, Venkata Siva Sai Towers, Flat No.101, Narasaraopet town, Mandal, Palnadu District:
19) Koppuravuri Sridhar son of Hanumantharao, Business, aged about 48 years, Maruthi Retrading, Chilakaluripet road, Narasaraopet town, Mandal, Palnadu District:
20) Madala Rambabu son of Anjaneyulu, Business, aged 48 years, residing at Hyderabad town and CCC Limits.
21) Madala Narendra Kumar son of Anjaneyulu, Hindu, Business, aged about 44 years, residing at KPHB COLONY, Hyderabad town and CCC Limits.
22) Gali Venka Reddy, son of Mohana Reddy, Business, aged about 48 years, residing at Ongole town, Mandal, Prakasam District:
23) Chakili Siva Prasad son of Sankararao, Business, aged 48 years, residing at Ongole town, Mandal and, Prakasam District:
24) Nallamolu Prasad s/o Venkateswarlu, aged 48 years, Business, residing at Ramireddypet, Narasaraopet town, Mandal, Palnadu District:
25) Kanamarlapudi Vinod Kumar s/o Subbarao, aged about 52 years, Business, residing at Kanaparru village, Nadendla Mandal, Chilakaluripet, Palnadu District:
26) Koneru Anki Prasad s/o Mohanarao, Business, aged 54 years, near ASR Functional Hall, Flat No.206, Krishna Residency, near Current office, Narasaraopet town, Mandal, Palnadu Dt:
27) Puvvada Nageswara Rao s/o Jagannadham, Business, aged about 55 years, cloth business, in MGC market, c/o Bhavani Bra Show Room, Narasaraopet town, Mandal, Palnadu District:
28) Goli Raghavendra, son of Sankaraiah, Business, dry fruit business, aged 54 years, r/o beside Kusuma Harnadha Baba Temple, Narasaraopet town, Mandal, Palnadu Dt:
29) Sakila Poorna son of Srinivasa Rao, Business, aged 48 years, residing at Kukatpalli, Hyderabad town and CCC Limits.
30) Koneru Anjaneyulu, s/o Subbarao, aged 40 years, Business, residing at Clock Tower Centre, Narasaraopet town, Mandal, Palnadu,Dt.
31) Chendolu Pitcharao, son of Venkateswarlu, Business, aged about 52 years, residing at Gollapudi Complex, Vijayawada town, Mandal, NTR Dt.
32) Chintha Sudhakar (Annapurna Catering, son of Mohanarao, aged about 55 years, Business, residing at Aditya Apartment, Narasaraopet town, Mandal, Palnadu Dt.
33) Masetti Vasundhara (Vasundhara Events) w/o Masetti Narendra (Babu DTS), Business, aged 38 years, r/o Sai Nagar, Narasaraopet town, Mandal, Palnadu Dt.
34) Divvela Rama Krishna s/o Sankara Rao, Business, aged about 42 years, residing at near ISCON Temple, Barampet, Narasaraopet town, Mandal, Palnadu Dt.
35) Gunda Krishna Kishore s/o Subbarao, Business, aged 45 years, residing at Prakash Nagar, behind Saptapadi Kalyana Mandapam, Narasaraopet town, Mandal, Palnadu Dt:
36) Grandhi Jagadeesh Kumar s/o Santharao, aged about 42 years, Business, residing at Market Centre, near Central Bank of India, Narasaraopet town, Mandal, Palnadu Dt:
37) Vutukuri Venkateswarlu son of Venkata Ratnam, Business, aged about 45 years, residing at Opp. Avula Satram, Narasaraopet town, Mandal, Palnadu Dt.
Addresses for services are the same as above.

పై నెంబరు పిటీషనర్ తనను ఇన్సాల్వెంట్‌గా డిక్లేర్ చేయించమని కోరుతూ ఇన్సాల్వెన్సీ పిటీషన్ దాఖలు చేయగా సదరు పిటిషన్ పై ఎవరికైనా ఆక్షేపణలు వున్న యెడల సదరు పై కోర్టువారి ఎదుట ది. 20-06-2024న ఉదయం 10-30 గం.ని లకు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను.లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

కోర్టువారి ఉత్తర్వులతో వాయిదా 20/06/2024.

ఇట్లు.
P.CHAKRAPANI, BCOM.LLB,
ADVOCATE,
KBR COMPLEX, SHOP NO.64,
STATION ROAD, NARASARAOPET,
PALNADU DIST. 522601. Ph : 9885644203

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
DISPUTE NO.157/2023

Between:
M/S.MARGADARSI CHIT FUND (P) LTD., NARASARAOPET. REP BY ITS FOREMAN/BR.MANAGER ... DISPUTANT
AND
MRS.P.DURGA AND OTHERS ... OPPONENTS

TO
OPPONENT NO.5: MR.KUNCHALA YEDUKONDALU, S/O.K.GURAVAIAH, W/AS.A.R.HEAD CONSTABLE, ARHC-1648, O/O.D.A.R.S.P. OFFICE, GUNTUR. R/O. FLAT NO.303, R2, D.NO.8-15, SKY LARK TOWERS, 11TH LANE, SYAMALA NAGAR, GUNTUR.
OPPONENT NO.8: MR.INTI MARK KUMAR, S/O.I.SWAMI DAS, W/AS.A.R. POLICE CONSTABLE, ARPC-5242, O/O.D.A.R.S.P. OFFICE, GUNTUR.

Please take notice that the above dispute is filed against Opponent Nos.5 and 8 of you and 6 others for recovery of Rs.8,09,861/- (Rupees EIGHT LAKHS NINE THOUSAND EIGHT HUNDRED AND SIXTY ONE ONLY) and the same is posted to 16-05-2024 for the appearance of you i.e., Opponent Nos.5 and 8 before the Deputy Registrar of Chits, Narasaraopet, O/o.District Registrar, Narasaraopet at 10.30 A.M., if you failed to attend the O/o.Deputy Registrar of Chits, on that day the matter will be heard and decided exparte basis on the material available.

(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, NARASARAOPET)
G.V.SUBRAHMANYAM
ADVOCATE FOR DISPUTANT

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
DISPUTE NO.161/2023

Between:
M/S.MARGADARSI CHIT FUND (P) LTD., NARASARAOPET. REP BY ITS FOREMAN/BR.MANAGER ... DISPUTANT
AND
MR.D.SUDHAKAR AND OTHERS ... OPPONENTS

TO
OPPONENT NO.2:
Mr. Rayavarapu Malyadri, S/o. R.Venkata Kondaiah, Occ: Bussiness, Prop: M/s. Hotel Swagath, 4/14, Main Road, Brodipet, Guntur. R/o. Flat No.302, Indra Apartments, 4/14, Brodipet, Guntur.
OPPONENT NO.4: Mr. Oruganti Mastan Rao, S/o.O.Peda Hajarath, Occ: Bussiness, Prop: M/s. Sri Vengamamba Brick Industries, Vejendla Post, Chebrolu Mandal, Guntur Dist. R/o. Flat No.305, D.No.54-3-1283, Highway Heights, Apartments, Kaparthi Nagar, R.T.C. Colony, Mangalagiri Road, Guntur.

Please take notice that the above dispute is filed against Opponent Nos.2 and 4 of you and 3 others for recovery of Rs.18,98,367/- (Rupees EIGHTEEN LAKHS NINETY EIGHT THOUSAND THREE HUNDRED AND SIXTY SEVEN ONLY) and the same is posted to 16-05-2024 for the appearance of you i.e., Opponent Nos.2 and 4 before the Deputy Registrar of Chits, Narasaraopet, O/o.District Registrar, Narasaraopet at 10.30 A.M., if you failed to attend the O/o.Deputy Registrar of Chits, on that day the matter will be heard and decided exparte basis on the material available.

(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, NARASARAOPET)
G.V.SUBRAHMANYAM
ADVOCATE FOR DISPUTANT

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
DISPUTE NO.162/2023

Between:
M/S.MARGADARSI CHIT FUND (P) LTD., NARASARAOPET. REP BY ITS FOREMAN/BR.MANAGER ... DISPUTANT
AND
MRS.B.SESHA SOWJANYA AND OTHERS ... OPPONENTS

TO
OPPONENT NO.1:
Mrs. Boddu Seshasowjanya, W/o. B.Suresh, W/As. Postal Agent, Gunrazala Post and Mandal, Palnadu Dist. R/o. Flat No.106, Sai Nivas Appartments, Karampudi Road, Gurazala Post and Mandal, Palnadu Dist.
OPPONENT NO.2:
Mr. Boddu Suresh, S/o. B.Narasimha Rao, Occ: Bussiness, Prop:M/s. Sri Veeranjaneya Traders, D.No.3-142/5, K.R.K. Building Complex, Brahmin Street, Gurazala Post and Mandal, Palnadu Dist. R/o. Flat No.106, Sai Nivas Appartments, Karampudi Road, Gurazala Post and Mandal, Palnadu Dist.
OPPONENT NO.3:
Mr. Boddu Narasimha Rao, S/o.Veeraiah, Occ: Bussiness, Prop: M/s. Sai Rama Fertilisers, D.No.4-66, Main Road, Gandhi Bomma Centre, Gurazala Post and Mandal, Palnadu Dist. R/o. D.No.4-171, S.B.I. Street, Gurazala Post and Mandal, Palnadu Dist.

Please take notice that the above dispute is filed against Opponent Nos.1,2 and 3 of you and 1 others for recovery of Rs.1,40,131/- (Rupees ONE LAKH FORTY THOUSAND ONE HUNDRED AND THIRTY ONE ONLY) and the same is posted to 16-05-2024 for the appearance of you i.e., Opponent Nos.1,2 and 3 before the Deputy Registrar of Chits, Narasaraopet, O/o. District Registrar, Narasaraopet at 10.30 A.M., if you failed to attend the O/o.Deputy Registrar of Chits, on that day the matter will be heard and decided exparte basis on the material available.

(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, NARASARAOPET)
G.V.SUBRAHMANYAM
ADVOCATE FOR DISPUTANT

ఓటు వేయటం మన బాధ్యత

ప్రజాశక్తి-మాచర్ల

ఓటు వేయటం మన బాధ్యతని, ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని మాచర్ల నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్యాంప్రసాద్ అన్నారు. గురువారం స్థానిక రెవెన్యూ కార్యాల యంలో ఆయన మాట్లాడుతూ శాంతీయుత వాతావరణంలో, పారదర్శకంగా పోలింగ్ జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, వృద్దులు, దివ్యాంగుల కొరకు వీల్‌ఛైర్స్ అందుబాటులో ఉంచామన్నారు. పోలింగ్ బూత్‌ల వద్ద పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు.

Format C-1
(Declaration about Criminal Cases)

(As per the judgment dt.25th September, 2018 of the Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors Vs. Union of India & Anr.)

Name and address of Candidate: **BOLLA VEERANJANEYULU S/O. BRAHMAIAH**
R/o H NO : 4-47,Inumella , Ipur, Palnadu
Dist., Andhra Pradesh ,Pin.522 661

Name of Political Party: Independent
(Independent candidates should write "Independent 'here)
Name of Election: **Member of Legislative Assembly**
Name of Constituency: **99 - Vinukonda AC**

I, **Bolla Veeranjaneyulu** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

Sl. No.	Name of the Court	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offences(s)
1.	JCJC Vinukonda	Crime no 120/2019 of Ipur PS.cc no 16/2020	Pending	U/s.323 of IPC
2.	JCJC Vinukonda	Crime NO 70/2021, Of Ipur PS, C NO 232/2021	For Trail	U/s.353,506 IPC
3.	JCJC Vinukonda	Crime No 117/2023of IPur PS CC NO 43/2024.	Pending	U/s.323,324,R/w 34 of IPC

(B) Details about case of Conviction for Criminal Offences : **NIL**

Sl. No.	Name of the Court & date(s) of order(s)	Description of offences(s) & punishment imposed	Maximum Punishment Imposed.

In the case of election to council of state or election to legislative council by MLA's, mention the election concerned in place of name of constituency.

Sd/- **Bolla Veeranjaneyulu.**

ప్రచారం చేస్తున్న భాష్యం ప్రవీణ్ భార్య లావణ్య

మహిళలకు టిడిపి ప్రభుత్వంలోనే రక్షణ

ప్రజాశక్తి పెదకూరపాడు

మహిళలకు టిడిపి ప్రభుత్వం మాత్రమే రక్షణగా ఉంటుందని ఎన్‌డిఎ కూటమి తరుపున పెదరకూరపాడు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి భాష్యం ప్రవీణ్ భార్య లావణ్య అన్నారు. గురువారం పెదకూరపాడులో నారి-భేరి పేరుతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యేగా ప్రవీణ్‌ను, నరసరావుపేట ఎంపీగా లావు శ్రీకృష్ణదేవరాయలును గెలిపించాలని కోరారు.

ప్రలోభాల ఎర!

జిల్లాలో బుధవారం వరకు 19,255 పోస్టల్ ఓట్లు పోలవ్వగా, గురువారం మరో వెయ్యి ఓట్ల వరకు పోలయ్యాయి. ఇతర జిల్లాలకు చెందిన ఉద్యోగులు, అధికారులకు బ్యాలెట్ రాకపోవడం వల్ల చాలామంది నిరాశతో వెనుదిరిగారు. బ్యాలెట్ పేపర్లు సరిపోనంత సరఫరా లేక ఇబ్బంది ఎదుర్కొన్నారు.

నాలుగు రోజులుగా అభ్యర్థులు, వారి అనుచరుల పోస్టల్ ఓట్లపోలింగ్‌పై దృష్టి సారించారు. ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుంచి సామాజిక తరగతులతో ఆత్మీయ సమావేశాలు నిర్వహించి తమవైపు తిప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు. గత ఎన్నికల్లో తమకు మద్దతివ్వని సామాజిక తరగతులపై ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. ఎక్కువ మందిని ప్రభావితం చేయకలిగిన వారిని పిలిపించి మద్దతు కోరడంతోపాటు కొన్నిసందర్భాల్లో కాళ్లబేరానికి దిగుతున్నారు. వ్యక్తిగత అంశాలతో పాటు సామాజిక అంశాలపైనా టిడిపి, వైసిపి నేతలు హామీలు గుప్పిస్తున్నారు. వ్యాపారులను వివిధ రూపాల్లో మచ్చిక చేసుకుని గతంలో జరిగిన ఘటనలను పునరావృత్తం కాకుండా చూస్తామని పలువురు టిడిపి అభ్యర్థులు ప్రస్తావిస్తున్నారు. గతంలో తమకు అనుకూలంగా పనిచేయని సామాజిక తరగతులను ఆకట్టుకునేందుకు వైసిపి కూడా తమ పార్టీ అధికారంలోకి వస్తే అది చేస్తాం...ఇది చేస్తాం అని హామీలు గుప్పిస్తున్నారు. మరోవైపు టిడిపి, వైసిపి విచ్చలవిడిగా డబ్బు పంపిణీ, మద్యం పంపిణీకి ప్రారంభించారు. జిల్లాలో టిడిపి, వైసిపి తరుపున 70 శాతం మంది కార్పొరేట్, పలు వ్యాపార సంస్థలకు చెందిన కోటీశ్వరులు బరిలో ఉండటంతో డబ్బు పంపిణీకి పలు రూపాల్లో సన్నాహాలు చేస్తున్నారు.

భారీగా మద్యం స్వాధీనం

సత్తెనపల్లి మహేశ్వరి బార్ అండ్ రెస్టారెంట్ నుండి ధూళిపాళ్ల మద్యం లోడుతో వెళుతున్న ఆటోను పట్టణ పోలీసులు ఎల్ఐసి కార్యాలయం సమీపంలో పట్టుకున్నారు. ఆటోలోని 1515 మద్యం బాటిల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ధూళిపాళ్ల భాగ్యనగర్ కాలనీకి చెందిన ఆటో డ్రైవర్ జి.లాజర్‌ను అరెస్టు చేశారు. పట్టణ ఎస్ఐ ఎం.సత్యనారాయణ కేసు నమోదు చేశారు. ఇదిలా ఉండగా రాజుపాలెం మండలం కోటనేమాలిపురి బస్‌స్టాండ్ సెంటర్లో అధికారపార్టీ జెడ్‌పిటిసి డి.సునీతరెడ్డి భర్త శ్రీనివాసరెడ్డికి చెందిన మిల్లులో నిల్వ ఉంచిన 369 మద్యం సీసాలను ఎస్ఐ సమీర్‌బాషా, ఎసిసి బృందం ఆధ్వర్యంలో స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.

బలహీన వర్గాలాకు అండగా ఉంటా

ప్రజాశక్తి-మాచర్ల

బడుగు, బలహీన వర్గాలకు అండగా ఉంటానని ఎన్‌డిఎ కూటమి తరుపున టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. గురవారం స్థానిక టిడిపి కార్యాలయంలో దుర్గి మండలం రాజా నగర్‌కు చెందిన మాజీ సర్పంచ్ జక్క రమేష్, మరో 20 కుటుంబాలు వైసిపిని వీడి టిడిపిలో చేరారు. వీరికి బ్రహ్మారెడ్డి ఆహ్వానం పలికారు.

మాచర్లలో 95 శాతం పోస్టల్ బ్యాలెట్

ప్రజాశక్తి - విజయపురిసౌత్

మాచర్ల నియోజకవర్గ పరిధిలో 95 శాతం పోస్టల్ బ్యాలెట్ ఎన్నికల ప్రక్రియ పూర్తయినట్లు, విధి నిర్వహణలోనున్న 2568 మంది ప్రభుత్వ ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ మాచర్ల రిటర్నింగ్ అధికారి శ్యాం ప్రసాద్ తెలిపారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. నేడు కూడా చివరిగా పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను నిర్వహిస్తామని, మిగిలిన ప్రభుత్వ ఉద్యోగులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. 100 శాతం హోం ఓటింగ్ ప్రక్రియ పూర్తయిందన్నారు. వెల్దుర్తి మండలం శిరిగిరిపాడులో జరిగిన ఘటనకు శాంతిభద్రతలకు సంబంధం లేదన్నారు. నియోజకవర్గ పరిధిలో 2 లక్షల 56 వేల 764 మంది ఓటర్లకు బిఎల్ఓ ద్వారా ఓటర్ స్లిప్పులు పంపిణీ చేశామని తెలిపారు. 299 పోలింగ్ కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు, ప్రత్యేక భద్రత ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ ఏజెంట్లకు పోలింగ్ పాస్ జారీ చేసేందుకు ఆధార్ కార్డు, ఒరిజినల్ ఫొటో తీసుకురావాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఏజెంట్లు మొబైల్స్‌ను వినియోగించరాదన్నారు. సీనియర్ సిటిజన్స్,

పోలింగ్ సిబ్బందికి సూచనలు ఇస్తున్న ఆర్వో శ్యాంప్రసాద్

వికలాంగులకు పోలింగ్ కేంద్రాల వద్ద నియోజకవర్గ పరిధిలో 90 వీల్ చైర్స్ సదుపాయం కల్పించామని, ఓటర్లంతా ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల లోపు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని చెప్పారు. ఎన్నికల నేపథ్యంలో ఇప్పటివరకు 1067 మందిని బైండోవర్ చేశామన్నారు.

పోలింగ్ సిబ్బందితో సమావేశం

ప్రజాశక్తి-మాచర్ల

నియోజకవర్గంలో ఈనెల 13వ తారీఖున జరిగే పోలింగ్ ప్రక్రీయను సమర్థవంతంగా పూర్తిచేయాలని మాచర్ల ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ శ్యాంప్రసాద్ అన్నారు. గురువారం స్థానిక మానుకొండ కళ్యాణమండపంలో బూత్‌లెవల్ అధికారులతో సమావేశమయ్యారు. సమన్వయంతో పనిచేసి, అవాంతరాలు లేకుండా పోలింగ్ పూర్తి చేయాలన్నారు.

ప్రజాశక్తి -పెదకూరపాడు

స్థానిక జెడ్‌ఫి పాఠశాలలో 1555 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు పోలయ్యాయని ఆర్వో శ్రీరాములు తెలిపారు. 85 ఏళ్లు దాటిన వారు నియోజకవర్గ పరిధిలో 200 మంది హోం ఓటింగ్‌కు దరఖాస్తు చేసుకోగా 195 ఓట్ల నమోదు పూర్తయిందన్నారు.

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి నియోజకవర్గంలో హోం ఓటింగ్ కింద 263 ఓట్లు గాను 255ఓట్లు నమోదయ్యాయని ఎన్నికల రిటర్నింగ్ అధికారి మురళీకృష్ణ తెలిపారు. మంచానికి పరిమితంమై పోలింగ్ కేంద్రాలకు రాలేని వృద్ధులు, వికలాంగులకు దివ్యాంగులకు ఎన్నికల కమిషన్ హోమ్ ఓటింగ్ కు అవకాశం కల్పించింది. 8,9 తేదీల్లో హోమ్ ఓటింగ్ నమోదు చేయించారు. ఇందుకోసం ఎన్నికల అధికారులు 8 బృందాలను ఏర్పాటు చేశారు. మొదటి రోజు 222, రెండో రోజు 33 ఓట్లు నమోదైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి మురళీకృష్ణ తెలిపారు.

ఎన్నికల విధులకు హాజరయ్యే ఆశాలకూ అలవెన్సు ఇవ్వాలి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఎన్నికల విధులకు హాజరయ్యే ఆశా వర్కర్లకు అలవెన్స్ ఇవ్వాలని ఏపి ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి గురువారం వినతిపత్రం అందజేశారు. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.శివకుమారి మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద పోలింగ్ మొదలు, పూర్తయ్యే వరకూ ఆశా వర్కర్లు మెడికల్ క్యాంపులు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలిచ్చిందని చెప్పారు. అయితే రూ.లక్షల జీతాలు తీసుకునే ప్రభుత్వ అధికారులకు ఎన్నికల విధులు నిర్వహణకు ప్రత్యేక అలవెన్సులు, ఇతర సౌకర్యాలు ఇస్తున్నా అత్తెసరు గౌరవ వేతనంతో పని చేస్తున్న ఆశాలకు మొండి చేయి చూపడం సరికాదన్నారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘన పేరుతో నాదెండ్ల, వినుకొండ, రొంపిచర్ల మండలాల పరిధిలో ఇటీవల తొలగించిన అంగన్వాడీ కార్యకర్తలను కుటుంబ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా మొదటి తప్పిదంగా భావించి విధుల్లోకి తీసుకోవాలని శివకుమారి కోరారు. ఎన్నికల ప్రక్రియ ముగిసిన అనంతరం దీనిపై జిల్లా కలెక్టర్‌ను కలిసి విన్నవిస్తామన్నారు.

జగన్ సహాయానికి రుణం తీర్చుకునే అవకాశం : శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి - నరసరావుపేట

రాష్ట్ర ప్రజలకు చేసిన సహాయానికి సిఎం జగన్మోహన్‌రెడ్డి రుణం తీర్చుకునే అవకాశం వచ్చిందని, వైసిపిని మళ్లీ గెలిపించాలని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. స్థానిక ఓ ఫంక్షన్ హాలులో కాపు,బలిజ, తెలగ సామాజిక తరగతులతో ఆత్మీయ సమావేశం గురువారం నిర్వహించగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కాపుల అభ్యున్నతి కోసం వైసిపి పాటుపడిందన్నారు. తుని ఘటనలో కాపులను జైలుకు పంపించేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తే వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేసులను మాఫీ చేసిందని చెప్పారు. మంత్రివర్గంలో ఐదుగురు కాపులకు చోటు దక్కిందన్నారు. పవన్ కళ్యాణ్‌ను చంద్రబాబు తన రాజకీయ భవిష్యత్తు కోసం వాడుకుంటున్నారని విమర్శించారు. తనతోపాటు ఎంపీగా అనిల్ కుమార్ యాదవ్‌ను గెలిపించాలని కోరారు.

జాతీయ బాలల పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రాష్ట్రంలో అన్ని జిల్లాలతోపాటు పల్నాడు జిల్లాలో వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన 5-18 ఏళ్లలోపు బాలలకు కేంద్ర ప్రభుత్వ స్త్రీ,శిశు సంక్షేమ శాఖ జాతీయ ప్రధాన్ మంత్రి రాష్ట్రీయ్ బాల్ పురస్కారాలను ప్రదానం చేసేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఏపి ఎస్సిపిసిఆర్) సభ్యులు బత్తుల పద్మావతి తెలిపారు. సామాజిక సేవ, సాంకేతిక పరిజ్ఞానం, విద్య, ధైర్య సాహసాలు, పర్యావరణం, క్రీడలు, కళలు, సాహిత్యం, సంగీతం, నత్యం, పెయింటింగ్, నూతన ఆవిష్కరణలు, నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు మొదలైన వాటిలో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభను కనబరుస్తున్న దేశానికి చెందిన వారు అర్హులని పేర్కొన్నారు. జులై 31వ తేదీలోపు https:/awards.gov.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తులు ఆన్లైన్ ద్వారా పంపించాలని సూచించారు. కేంద్ర కమిటీ ద్వారా పరిశీలించి ఎంపిక కాబడ్డ బాలలకు న్యూ ఢిల్లీలో వచ్చేఏడాది జనవరిలో రాష్ట్రపతి ద్వారా అవార్డుల ప్రదానం ఉంటుందని పేర్కొన్నారు.

అంబటి రాంబాబు భార్య ప్రచారం

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి పట్టణంలోని 31వ వార్డులో వైసిపి అభ్యర్థి అంబటి రాంబాబు భార్య విజయలక్ష్మి ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికి తిరిగి నమూనా బ్యాలెట్ పత్రాలను ఇచ్చి ఓట్లు అభ్యర్థించారు.

జీవీ ఆంజనేయులు భార్య ప్రచారం

ప్రజాశక్తి - వినుకొండ

మండలంలోని పెరుమాళ్లపల్లిలో ఎన్‌డిఎ కూటమి తరుపున టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి జీవీ ఆంజనేయులు భార్య లీలావతి గురువారం ఎన్నికల ప్రచారం చేశారు. సూపర్‌సిక్స్ పథకాలపై కరపత్రాలు ఇచ్చారు. ఎమ్మెల్యేగా జీవీ ఆంజనేయులు, ఎంపీగా శ్రీకృష్ణదేవరాయలను గెలిపించాలని ఓట్లు అభ్యర్థించారు.

వైసిపిని వీడి టిడిపిలోకి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : నరసరావుపేట పట్టణంలోని 12వ వార్డుకు చెందిన 20 కుటుంబాలు వైసిపిని వీడి టిడిపిలో చేరాయి. వీరికి ఎన్‌డిఎ కూటమి తరుపున టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఆహ్వానం పలికారు. తాగునీరు, రోడ్లు, డ్రెయినేజీ ఇతర సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైందని, కూటమి అధికారంలోకి రాగానే వాటిని పరిష్కరిస్తామని చెప్పారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా లావు శ్రీకృష్ణదేవరాయలను గెలిపించాలని కోరారు.

ప్రజాశక్తి 5
గుంటూరు జిల్లా
శుక్రవారం 10 మే 2024

ఎన్నికలకు పటిష్ట ఏర్పాట్లు : కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పకడ్బంధీగా చేపట్టడం జరిగిందని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎం.వేణుగోపాల్‌రెడ్డి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్‌కుమార్‌మీనాకు తెలిపారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్ కుమార్‌మీనా మే 13న జరిగే పోలింగ్ ఏర్పాట్లు, బందోబస్తు ప్రణాళికలపై కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, ఐజి సర్వశ్రేష్ట త్రిపాఠి, ఎస్పీ తుషార్ దూడితో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ పర్సన్‌ను పూర్తి స్థాయిలో నియమించి, వారికి శిక్షణ అందించినట్లు చెప్పారు. జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన మౌలిక సౌకర్యాలు కల్పించామని, ఫర్నీచర్ , క్యూ లైన్ల నిర్వహణకు బారికేడింగ్, నీడ కోసం షామియానాలు మే 11వ తేది నాటికి సిద్ధం చేస్తామన్నారు. విభిన్న ప్రతిభావంతులు, వద్దులకు పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేకమైన ఏర్పాట్లు చేశామని, ఓటర్ స్లీప్‌ల పంపిణీ పూర్తి చేయడం జరుగుతుందని, ఓటర్ జాబితా మార్క్‌డ్ కాపీలను సిద్ధం చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో 68 శాతం పోలింగ్ కేంద్రాలలో వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు చేస్తున్నామని, 372 క్రిటికల్ పోలింగ్ స్టేషన్లలో వెబ్ కాస్ట్‌తోపాటు మైక్రో అబ్జర్వర్లను నియమిస్తున్నామన్నారు. పోలింగ్ రోజుకు 72 గంటల ముందు జిల్లాలో ఇతర ప్రాంతాల వ్యక్తులు ఉండకుండా హెూటల్స్ , ఫంక్షన్ హల్స్, ఇతర వసతి కేంద్రాల్లో తనిఖీలు నిర్వహిస్తామన్నారు. ఐజి సర్వశ్రేష్ట త్రిపాఠి, ఎస్పీ తుషార్‌దూడి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలకు లా అండ్ ఆర్డర్, సెక్యూరిటీకి సంబంధించి సాధారణ పోలింగ్ కేంద్రాలు, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలకు నిర్దేశించిన విధంగా బందోబస్తు కల్పించడానికి ప్రణాళికలు రూపొందించడం జరిగిందన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై కేసులు నమోదు చేసి ఎఫ్ఐఆర్ లు రిజిస్టర్ చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ (ట్రైనీ) పవర్ స్వప్నిల్ జగన్నాధ్ , డిఆర్ఓ పెద్ది రోజా, గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ సహాయక రిటర్నింగ్ అధికారి భీమారావు తదితరులు పాల్గొన్నారు.

గుంటూరు పశ్చిమలో 78.74 శాతం పోస్టల్ బ్యాలెట్లు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు పశ్చిమ అసెంబ్లీ నియోజకవర్గంలో మొత్తం 78.74 శాతం పోస్టల్ బ్యాలెట్లు పోల్ అయ్యాయి. ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బందితోపాటు, అత్యవసర సేవల సిబ్బంది కలిపి 4475 పోస్టల్ బ్యాలెట్లు ఉన్నాయి. వారికి గత ఐదు రోజులుగా స్థానిక ప్రభుత్వ ఉమెన్స్ కాలేజిలో నిర్వహించిన పోస్టల్ బ్యాలెట్‌లో 3524 (78.74శాతం) మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.పారం-12డి ఇచ్చినప్పటికీ 951 మంది ఓటు హక్కు వినియోగించుకోలేదు. కాగా పోలైన ఓట్లలో గుంటూరు జిల్లాలోని పశ్చిమ నియోజకవర్గంతోపాటు, ఇతర అన్ని నియోజకవర్గాల ఓట్లు 2625 ఉండగా, 899 ఓట్లు ఇతర జిల్లాలలోని నియోజకవర్గాలకు చెందిన ఓట్లు ఉన్నాయి.

స్థానిక ఎమ్మెల్యేకు ప్రజాసమస్యలపై అవగాహనే లేదు : పెమ్మసాని

ప్రజాశక్తి-తెనాలి

సార్వత్రిక ఎన్నికల ప్రచార ఘట్టానికి కౌంట్ డౌన్ ప్రారంభం కావటంతో ప్రధాన పార్టీలు విస్తృత ప్రచారంలో నిమగ్నమయ్యాయి. దీనిలో భాగంగానే జనసేన, టిడిపి, బిజెపి కూటమి అభ్యర్థులు గురువారం స్థానిక నాజరుపేట ఎన్వీఆర్ కన్వెన్షన్‌లో పద్మాశాలి సామాజిక వర్గం, బిసి సామాజిక వర్గాలతో వేరువేరుగా ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో గుంటూరు ఎంపి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ తాను బుర్రిపాలెం బుల్లోడిని మాత్రమే కాదని, అవినీతి పరుల గుండెల్లో గునపాన్ని కూడా అంటూ చమత్కరించారు. స్థానిక శాసనసభ్యునికి ప్రజా సమస్యలపై అవగాహనేలేదన్నారు. మనిషి వస్త్ర ధారణలో సంస్కృతి సంప్రదాయాలను జోడించిన పద్మశాలీయుల కష్టం తెలుసన్నారు. చేతివృత్తులను నమ్ముకున్న వారికి కూటమి అధికారంలోకి రాగానే మేలు చేస్తామన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ చేనేత కార్మికులకు మెరుగైన ఉపాది కల్పించామని జగన్ చెప్పటం హాస్యాస్పద మన్నారు. అబద్దాలతో ప్రజలను మభ్యపెడుతున్న వైసిపికి గుణపాఠం చెప్పాలన్నారు. మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ విభజనకు ముందు నుంచి కూడా ఉమ్మడి ఏపిలో పద్మశాలీయులకు టిడిపి అండగా నిలిచిందన్నారు. వైసిపి ప్రభుత్వ అరాచక పాలనతో అన్ని వర్గాల ప్రజలు విసిగిపోయారన్నారు. అనంతరం యాదవ సామాజిక వర్గంతో జరిగిన ఆత్మీయ సమావేశంలో ఆ సామాజిక వర్గానికి కూటమి ప్రభుత్వం అన్నివిదాలుగా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఇటీవల మృతి చెందిన మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ గడవర్తి సుబ్బయ్యకు నేతలు మౌనం పాటించారు. కార్యక్రమంలో చిల్లపల్లి శ్రీనివాసరావు, అవ్వారు శ్రీనివాసరావు, దివి అనిత, డి. హేమంత్, పి.దుర్గాప్రసాద్, టి.హరిప్రసాద్, తాడిబోయిన శ్రీనివాసరావు, జె.మహేష్, పి.రమ్య, ఆదినారాయణ పాల్గొన్నారు.

తెనాలి సమావేశంలో మాట్లాడుతున్న గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్

రాజధానిపై నోరు మెదపని మోడీ

నిరుత్సాహంలో అమరావతి ప్రాంత రైతులు

విజయవాడ పర్యటనలో రాజధానిపై స్పందించని ప్రధాని మోడీ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఎన్నికల ప్రచారం నిమిత్తం మంగళవారం విజయవాడ వచ్చిన ప్రధాని మోడీ బుధవారం రాజధాని గురించి ఏమీ మాట్లాడకపోవడంతో అమరావతి రైతులు నిరాశకు గురయ్యారు. సుదీర్ఘకాలం తరువాత బుధవారంవచ్చిన ప్రధాని ర్యాలీలో పాల్గొన్నారు. కానీ రాజధాని ప్రాధాన్యత, అమరావతినే ఏకైక రాజధానిగా కొనసాగింపుపై ప్రధాని మోడీ మాట్లాడతారని రైతులు ఆశపడ్డారు. టిడిపి బిజెపితో పొత్తు పెట్టుకున్న తరువాత వీరికి ఆశలు చిగురించాయి. కానీ వీరి ఆశలను నిరాశపరుస్తూ మోడీ ఎటువంటి ప్రకటన చేయకుండా విజయవాడ నుంచి వెనుదిరిగారు. 2015 అక్టోబరు 22న ప్రధాని నరేంద్ర మోడీ రాజధాని నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సందర్భంగా అమరావతిని ప్రపంచస్థాయి రాజధానిగా నిర్మిస్తామని హామీ ఇచ్చారు. అయితే ఆ తరువాత అంశాన్ని పట్టించుకోలేదు. కనీసం తిరిగి పరిశీలన కూడా చేయలేదు.జ రాజధాని నిర్మాణం కోసం కేవలం రూ.1500 కోట్లు కేటాయించి కేంద్ర ప్రభుత్వం ఈ నిధులతో రాజధాని ఎలాపూర్తవుతుందో కూడా పరిశీలించలేదు. రాజధాని నిర్మాణం అంటే కేవలం ప్రభుత్వ భవనాలు కాదని, సంపద సృషించే కేంద్రమని అప్పట్లో చంద్రబాబు నాయుడు చెబుతూ వచ్చారు. ఈనిధులతో కేవలం సచివాలయం, అసెంబ్లీ భవనాలు మాత్రమే నిర్మించగలమని నవనగరాల నిర్మాణంకోసం నిధులు ఇవ్వాలని కోరిన ఫలితం లేకపోవడంతో ప్రైవైటు భాగస్వామ్యం వైపు అప్పటి ప్రభుత్వం దృష్టి సారించింది. రైతులు ఇచ్చిన భూములను అధిక ధరలకు విక్రయించి ఈ సొమ్ముతో రాజధాని నవనగరాలనునిర్మించాలని సింగపూర కంపెనీలను సంప్రదించారు.ఇవ్వన్నీ కార్యరూపం దాల్చేలోగా ఎన్నికలు వచ్చాయి, 2019లో ప్రభుత్వం మారింది. 2019లో వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత 2019 డిసెంబరు 17న అసెంబ్లీలో సిఎం జగన్ మూడు రాజధానుల బిల్లు ప్రవేశపెట్టారు. దీంతో అమరావతి నిర్వీర్యం అయి రైతులు ఆందోళన బాటపట్టారు. ఏకైక రాజధానిగా అమరావతి కొనసాగించాలని కోరుతూ రైతులు 1600 రోజులపాటు సుదీర్ఘకాలంఉద్యమం నిర్వహించారు. మూడు రాజధానుల అంశంపై గత నాలుగున్నర ఏళ్లగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ద్వంద్వ ప్రమాణాలను అమలు చేసింది. ఒక వైపు అమరావతిని అనుకూలమేనని బిజెపి నాయకులు చెబుతుండగా కేంద్ర ప్రభుత్వం మాత్రం న్యాయస్థానాల్లో అందుకు భిన్నంగా అఫిడవిట్లు దాఖలు చేసింది. పరోక్షంగా వైసిపి ప్రభుత్వంకు కేంద్రం సహరిస్తుందని రైతులలో అసంతృప్తినెలకొంది. ఈనేపధ్యంలో ఐదేళ్ల తరువాత టిడిపి బిజెపితో పొత్తుపెట్టుకోవడంతో రాజధానికి సానుకూలత వస్తుందని ఆశించారు. ఈ నేపధ్యంలో విజయవాడ వస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ చేసి అమరావతికి అనుకూలంగా ప్రకటన వస్తుందని భావించిన రైతులకు నిరాశ మిగిలింది. రాజధాని నిర్మాణానికి 34 వేల ఎకరాల భూములు ఇచ్చిన రైతులకు ఇంత వరకు రిటర్నబుల్ ప్లాట్లు ఇంతవరకు దక్కలేదు.కాగితాల్లోనే ఈ ప్లాట్లు ఇచ్చినా అభివృద్ధి చేసి ప్లాట్లు అప్పగించలేదు. కేంద్రం సహకారం లేకుండా తమప్లాట్లు తమకు ఎప్పటికి దక్కుతాయన్నదీ రైతులు ఆందోళనకు గురవుతున్నారు.

పి ప్రభుదాసు | బి మోక్షజ్ఞ | ఎస్ శ్రీ ఉపేంద్ర | పి లహరి

పాలిసెట్‌లో ఎస్ఎల్ఎం చైతన్య హైస్కూల్ అత్యుత్తమ ఫలితాలు

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి పట్టణంలోని ఎస్ఎల్ఎం చైతన్య హై స్కూల్లో పాలిసెట్ 2024 ఫలితాల్లో హైస్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లుగా కరస్పాండెంట్ ఎస్ వెంకటేశ్వరరావు గురువారం తెలిపారు. 113 మార్కులతో పి ప్రభుదాసు రాష్ట్ర స్థాయిలో 241 ర్యాంక్ సాధించినట్లుగా తెలిపారు. అదేవిధంగా బి మోక్షజ్ఞ 1775 ర్యాంకు, ఎస్ శ్రీ ఉపేంద్ర 1829 ర్యాంకు, పి లహరి 4631 ర్యాంకు సాధించినట్లుగా తెలిపారు. పాఠశాల నుండి 63 మంది విద్యార్థులు పాల్గొనగా 58 మంది క్వాలిఫై అయినట్లుగా తెలిపారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ ఎస్ బాలకష్ణ, రామ్ చంద్, గణేష్, నసీమా, సౌజన్య అభినందించినట్లుగా తెలిపారు. ఈ ఫలితాల సాధనకు కృషి చేసిన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు వారు అభినందనలు తెలిపారు.

నివాళులర్పిస్తున్న దొంతిరెడ్డి వెంకటరెడ్డి తదితరులు

ధన్యజీవి బండారు ముత్యాలు

ప్రజాశక్తి-తాడేపల్లి

పేదల కోసం పని చేసిన ధన్యజీవి బండారు ముత్యాలు అని పలువురు నాయకులు నివాళులర్పించారు. బండారు ముత్యాలు వర్ధంతి సభ గురువాం తాడేపల్లి మేకా అమరారెడ్డి భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి సిపిఎం పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. నాయకులు మాట్లాడుతూ అమరాజీవి పుతుంబాక వెంకటపతి స్ఫూర్తితో సత్తెనపల్లి నుంచి తాడేపల్లి వచ్చి పాలేరుగా తన జీవితాన్ని ప్రారంభించి అంచలంచెలుగా ఎదిగారని కొనియాడారు. పాలేరుల సంఘం పెట్టి వారి హక్కుల కోసం పోరాడిన సంగతిని గుర్తు చేశారు. తాడేపల్లి ప్యారీ కంపెనీలో ముఠా కార్మికునిగా పని చేసిన ఆయన అమరారెడ్డి తదితరులతో కలిసి ఉద్యమ అభివృద్ధికి తోడ్పడ్డారని తెలిపారు. అంచలంచెలుగా ఎదిగి తాడేపల్లి గ్రామ కార్యదర్శిగా ఉద్యమాన్ని బలోపేతం చేయడంలో కృషి చేశారని చెప్పారు. అనేక ఒడుదుడుకులు, ఆటుపోట్లు ఎదురైనా ఉద్యమపథాన్ని వీడలేదని నివాళులర్పించారు. ప్రజాశక్తి దినపత్రికను ఎన్ని కష్టనష్టాలొచ్చినా ప్రజల ముగింటకు చేర్చేవారని వివరించారు. ప్రస్తుతం దేశంలో నెలకొన్న మతోన్మాద రాజకీయాలను వ్యతిరేకించడమే ఆయనకు అర్పించే నివాళి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య, ఎం.సూర్యారావు, రూరల్ కార్యదర్శి దొంతిరెడ్డి వెంకటరెడ్డి, కొట్టె కరుణాకరరావు, దొంతిరెడ్డి శ్రీనివాసకుమారి, కె.మేరి, దర్శనపు విజయ్, ఎస్.ముత్యాలరావు, డివి భాస్కరరెడ్డి, వై.బర్నబస్, కె.వెంకటయ్య, ఐ.ఇస్సాక్ పాల్గొన్నారు.

కురగల్లులో నారా భువనేశ్వరి ప్రచారం

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

రాష్ట్రంలో ఎవరూ భయపడుతూ బతకకూడదు, గత అయిదేళ్లుగా వేధించిన వైసిపి రాక్షస ప్రభుత్వానికి 13న జరిగే ఎన్నికల్లో ఓటుతో బుద్ధిచెప్పాలని నారా భువనేశ్వరి ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళగిరి నియోజకవర్గం కురగల్లులో తనయుడు లోకేష్‌తో కలసి రచ్చబండ సభలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ గత అయిదేళ్లుగా అరాచక ప్రభుత్వం ప్రజలను ఎన్నో అవస్థలు పెట్టింది, స్వేచ్ఛ,స్వాతంత్ర్యాలు ఓటుతోనే వస్తాయి, అందరూ కలిసి రాబోయే ఎన్నికల్లో అరాచక ప్రభుత్వాన్ని సాగనంపి ప్రజాప్రభుత్వాన్ని తెచ్చుకోవాలన్నారు. మీ ఓటుతోనే రాష్ట్రాభివద్ధి సాధ్యం, రాబోయే ఎన్నికల్లో మంగళగిరిలో పోటీచేస్తున్న లోకేష్ ను గెలిపించాలని భువనేశ్వరి కోరారు.

ప్రజాశక్తి
www.prajasakti.com
గుంటూరు జిల్లా
పల్నాడు జిల్లా

ప్రజలందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-గుంటూరు

భారతదేశంలో ప్రజాస్వామ్యం పూర్తిస్థాయిలో విజయమంతం కావటానికి నూరు శాతం ఓటింగ్‌లో ప్రజలు పాల్గొనడం తప్పనిసరి అని ప్రముఖ సైక్లిస్ట్ సైక్లింగ్ చేస్తున్న బండ్లమూడి సుబ్బయ్య పేర్కొన్నారు. లెట్స్ ఓట్ ఆర్గనైజేషన్, రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక బందావన్ గార్డెన్స్ ఎన్టీఆర్ స్టేడియం నుండి 12కె సైక్లింగ్ నిర్వహించారు. ఓటు ప్రాధాన్యతను తెలియజేసే టిషర్ట్స్, క్యాప్స్ ధరించి, ప్లకార్డులతో పలు కూడళ్ళ వద్ద ఓటర్లను చైతన్యపరిచారు. జిల్లా కన్వీనర్ బాలాజీ శ్రీనివాస్ సైక్లిస్టులచే ఓటు ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో లెట్స్ ఓట్ రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ కె.మాలకొండయ్య, డాక్టర్ పోసాని శ్రీనివాస్, డాక్టర్ రేపూరి హరికష్ణ తదితరులు పాల్గొన్నారు.

నేటితో ఉచిత అడ్మిషన్లు పూర్తి చేయాలి

ప్రజాశక్తి-గుంటూరు

విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత అడ్మిషన్లు లభించిన విద్యార్థులను వారి తల్లిదండ్రులు, ఈనెల 10వ తేదీలోపు ఆయా పాఠశాలల్లో చేర్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారి పి.శైలజ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యాహక్కు చట్టం ప్రకారం 1వ తరగతిలో ప్రవేశానికి 2223 మంది దరఖాస్తు చేసుకోగా, మొదటి దశలో 1379 మంది ఎంపిక అయ్యారని, వారంతా గడువులోగా పాఠశాలల్లో చేరాలన్నారు. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఎంపికైన విద్యార్థులను చేర్చుకోవాలన్నారు. ప్రతి ప్రైవేటు పాఠశాలలో విద్యాహక్కు చట్టం ప్రకారం అడ్మిషన్ పొందిన వారి వివరాలతో ఒక రిజిస్టర్ నిర్వహించాలన్నారు. ఎంఇఒలు ఈ అడ్మిషన్లకు సంబంధించి మండల స్థాయిలో ఒక సెల్ ఏర్పాటు చేసి, తల్లిదండ్రులు, పాఠశాలల యాజమాన్యాలను సమన్వయం చేస్తూ అడ్మిషన్లు పూర్తి చేయాలని ఆదేశించారు.పాఠశాల యాజమాన్యాలు ఎలాంటి ఫీజులూ వసూలు చేయకుండా అడ్మిషన్లు కల్పించాలని ఆదేశించారు. అదనపు సమాచారం కోసం ఎంఇఒ కార్యాలయాల్లో సంప్రదించాలన్నారు.

గుంటూరు తూర్పులో 93.83 శాతం పోస్టల్ బ్యాలెట్లు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు తూర్పు అసెంబ్లీ నియోజకవర్గంలో 93.83 శాతం పోస్టల్ బ్యాలెట్లు పోల్ అయ్యాయి. గుంటూరు తూర్పులో ఎన్నికల విధులు కేటాయించబడిన ఉద్యోగులకు స్థానిక ఏసీ కాలేజీలో ఈనెల 5 నుండి 9వ తేదీ వరకూ పోస్టల్ బ్యాలెట్స్ నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలో 3143 మంది పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకోగా 2949 ఓట్లు పోల్ అయ్యాయి. వారిలో గుంటూరు జిల్లాలోని ఏడు నియోజకవర్గాలకు చెందిన ఓట్లు 2523 (80.27 శాతం), ఇతర జిల్లాలకు చెందినవి 426 ఓట్లు ఉన్నాయి. దరఖాస్తు చేసుకున్న వారిలో ఇంకా 194 ఓట్లు పోల్ కాలేదు.

సామాన్యుడి గెలుపే ప్రజల గెలుపు

స్వతంత్ర అభ్యర్థి యాండ్రపాటి అశోక్ కుమార్

ప్రజాశక్తి-తెనాలిరూరల్

రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో తెనాలి అసెంబ్లి నియోజకవర్గ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి యాండ్రపాటి అశోక్ కుమార్ గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. సంఘం జాగర్లమూడి, సుల్తానాబాద్, చెంచుపేట, బాలాజీ రావు పేట, మారీస్ పేట, పినపాడు, గంగానమ్మ పేట రజకచెరువు మీదుగా ఐతానగర్, హయ్యర్ పేట వరకు కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. తన మేనిఫెస్టోలోని అంశాలను ఓటర్లకు వివరించారు. ఓటు నిర్లక్ష్యానికి గురైతే భవిష్యత్తు తరాల ఆత్మగౌరవం తాకట్టు పెట్టే స్థాయికి వస్తాయని, ఓటే ఆయుధంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఓటర్లకు సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయా లకు అనుగుణంగా సమస్యలు పారిష్కారనికి కషిచేస్తూ నియోజకవర్గ ప్రజలకు అందు బాటులో ఉంటానని అన్నారు. మత తత్వ పార్టీని ప్రత్యక్షంగా, పరోక్షంగా గాని సమర్థించే ఏపార్టీలకు ఓటువేసిన ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడే అవకాశం ఉందన్నారు. ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీ, క్రైస్తవ, లౌకిక వాధాన్ని కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకుంటూ రాజ్యాంగ హక్కులను, రిజర్వేషన్లను కాపాడుకోవాలన్నారు.

FORMAT C-1

(Declaration about Criminal Cases)

(As per the judgment dt.25th September, 2018 of the Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & OrsVs. Union of India & Anr.)

Name and address of Candidate: **CHALLA SUBBARAO**

S/o VENKATA RAMAIAH, R/o House No.12-01-130/C,Shaleem Nagar, Narasarao pet, Palnadu District, Andhra Pradesh, 522601.

Name of Political Party: **INDEPENDENT**

Name of Election: **MEMBER OF PARLAMENT**

Name of Constituency: **14- NARASARAOPET PC**

I, **CHALLA SUBBARAO** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(a)	**FIR No. with name and address ofPolice Station concerned**	1. F.I.R No. 202/2012 Narasaraopet I Town PS IAMM Court, Narasaraopet	2. F.I.R No. 203/2012 Narasaraopet I Town PS IAMM Court, Narasaraopet	3. F.I.R No. 29/2021 Narasaraopet I Town PS
(b)	**Case No. with Name of the Court**	1.Not Applicable	2. Not Applicable	3. Not Applicable
(c)	**Section(s) ofconcerned Acts/Codes involved(give no. of the Section, e.g.Section…….of IPC,etc.).**	1. U/s.147, 148, 188,109,224 r/w149 of IPC	2. U/s.147,148,188, 332,r/w 149 of IPC	3.U/s.353,341, r/w 34 of IPC
(d)	**Brief description of offence**	1.Who ever intentionally offers any resistance or illegal obstruction to the lawful apprehension of himself for any offence with which he is charged or of which he has been convicted, or escapes or attempts to escape from any custody in which he is lawfully detained for any such offence.	2.Who ever voluntarily causes hurt to any person being a public servant in the discharge of his duty as such public servant, or with intent to prevent or deter that person or any other public servant from discharging his duty as such public servant .	3.Who ever assaults or uses criminal force to any person being a public servant in the execution of his duty as such public servant, or with intent to prevent or deter that person from discharging his duty as such public servant.
(e)	**Whether chargeshave been framed (mention YES orNO)**	1.No	2.No	3.No
(f)	**If answer against (e) above is YES, thengive the date on which charges wereframed**	1.Not Applicable	2.Not Applicable	3.Not Applicable
(g)	**Whether anyAppeal/ Application for revision has beenfiled against the proceedings (Mention YES or NO)**	1.No	2.No	3.No

(a)	**FIR No. with name and address ofPolice Station concerned**	4. F.I.R No. 139/2021 Narasaraopet I Town PS 1st Addl. MM Court.	5. F.I.R No. 203/2021 Narasaraopet II Town PS IInd Addl. MM Court	6. F.I.R No. 232/2021 Narasaraopet II Town PS IInd Addl. MM Court
(b)	**Case No. with Name of the Court**	4. Not Applicable	5. Not Applicable	6. Not Applicable
(c)	**Section(s) ofconcerned Acts/Codes involved(give no. of the Section, e.g.Section…….of IPC, etc.).**	4. U/s.188,353,506, r/w 34 of IPC ASCJ Court, Narasaraopet	5. U/s.354,323,509, 506 of IPC,3(1)(I)(S)3(2)SC ST POA ACT ASCJ Court,	6. U/s.143,341, 353, r/w 149 of IPC. ASCJ Court, Narasaraopet
(d)	**Brief description offence**	4. Whoever assaults or uses criminal force to any person being a public servant in the execution of his duty as such public servant, or with intent to prevent or deter that person from discharging his duty as such public servant	5. The Scheduled Castes and the Scheduled Tribes (Prevention of Atrocities) Act, 1989 (its correct name) was enacted by the Parliament of India to prevent atrocities and hate crimes against the scheduled castes and scheduled tribes.	6. Whoever assaults or uses criminal force to any person being a public servant in the execution of his duty as such public servant, or with intent to prevent or deter that person from discharging his duty as such public servant
(e)	**Whether chargeshave been framed (mention YES orNO)**	4. No	5. No	6. No
(f)	**If answer against (e) above is YES, thengive the date on which charges wereframed**	4. Not Applicable	5. Not Applicable	6. Not Applicable
(g)	**Whether anyAppeal/ Application for revision has beenfiled against theproceedings (Mention YES or NO)**	4. No	5. No	6. No

(a)	**FIR No. with name and address ofPolice Stationconcerned**	7. F.I.R No. 25/2022 Narasaraopet Rural PS I AMM Court	8. F.I.R No. 27/2022 Narasaraopet II Town PS II AMM Court	9. F.I.R No.52/2022 Narasaraopet I Town PS I AMM Court
(b)	**Case No. with Name of the Court**	7. Not Applicable	8. Not Applicable	9. Not Applicable
(c)	**Section(s) ofconcerned Acts/Codes involved(give no. of the Section, e.g.Section…….of IPC,etc.).**	7. U/s.120(b),153a,341, 353,509 r/w 149 of IPC PSCJ Court, NRT	8. U/s.427,506, r/w 34 of IPC ASCJ Court, NRT	9. U/s.153-A,323,506 r/w 34 of IPC II Court
(d)	**Brief description ofoffence**	7. Whoever assaults or uses criminal force to any person being a public servant in the execution of his duty as such public servant, or with intent to prevent or deter that person from discharging his duty as such public servant.	8. Whoever commits mischief and thereby causes loss or damage to the amount of fifty rupees or upwards.	9. Whoever, except in the case provided for by section 334, voluntarily causes hurt.
(e)	**Whether chargeshave been framed (mention YES orNO)**	7. No (Action Dropped)	8. No	9. No
(f)	**If answer against (e) above is YES, then give the date on which charges were framed**	7. Not Applicable	8. Not Applicable	9. Not Applicable
(g)	**Whether anyAppeal/ Application for revision has beenfiled against the proceedings (Mention YES or NO)**	7. No	8. No	9. No

(a)	**FIR No. with name and address ofPolice Stationconcerned**	10. F.I.R No. 112/2022 Narasaraopet Rural PS IAMM Court, Narasaraopet	11. F.I.R No. 219/2022 Narasaraopet I town PS IAMM Court, Narasaraopet	12.F.I.R No. 356/2022 Narasaraopet Rural PS IAMM Court, Narasaraopet
(b)	**Case No. with Name of the Court**	10. Not Applicable	11. Not Applicable	12. Not Applicable
(c)	**Section(s) ofconcerned Acts/Codes involved(give no. of the Section, e.g.Section…….of IPC,etc.).**	10. U/s.341,143,353, 509 r/w 149 of IPC PSCJ Court	11.U/s.354,323,506, 509 r/w 34 of IPC PSCJ Court	12. U/s.447,427, 506 r/w 34 of IPC ASCJ Court
(d)	**Brief description ofoffence**	10. Whoever assaults or uses criminal force to any person being a public servant in the execution of his duty as such public servant, or with intent to prevent or deter that person from discharging his duty as such public servant.	11. any man who assaults or uses criminal force to any woman or abets such act with the intention of disrobing or compelling her to be naked, shall be punished	12.Whoever commits criminal trespass shall be punished with imprisonment of either description for a term which may extend to three months, or with fine which may extend to five hundred rupees, or with both.
(e)	**Whether chargeshave been framed (mention YES orNO)**	10. No (False Referred)	11. No	12. No
(f)	**If answer against (e) above is YES, then give the date on which charges were framed**	10. Not Applicable	11. Not Applicable	12. Not Applicable
(g)	**Whether anyAppeal/ Application for revision has beenfiled against the proceedings (Mention YES or NO)**	10. No	11. No	12. No

(a)	**FIR No. with name and address ofPolice Stationconcerned**	13.F.I.R No. 357/2022 Narasaraopet Rural PS PSCJ Narasaraopet Court	14. F.I.R No. 164/2022 Narasaraopet Rural PS IAMM	15.F.I.R No. 141/2023 Narasaraopet Rural PS IAMM NRT
(b)	**Case No. with Name of the Court**	13.Not Applicable	14.Not Applicable	15. Not Applicable
(c)	**Section(s) ofconcerned Acts/Codes involved(give no. of the Section, e.g.Section…….of IPC,etc.).**	13.U/s.506 IPC Sec 3(2)(va) of SC ST POA ACT IVth Sesson Court, Guntur	14.U/s.341,506,509, IPC Sec3(1)(r), 3(1)(S) & Sec.3(2)(va) of SC ST POA ACT IVth Sesson Court, Guntur	15.147,148,307, 324,354 r/w 149 of IPC PSCJ Court Narasaraopet
(d)	**Brief description ofoffence**	13. The Scheduled Castes and the Scheduled Tribes (Prevention of Atrocities) Act, 1989 (its correct name) was enacted by the Parliament of India to prevent atrocities and hate crimes against the scheduled castes and scheduled tribes.	14. The Scheduled Castes and the Scheduled Tribes (Prevention of Atrocities) Act, 1989 (its correct name) was enacted by the Parliament of India to prevent atrocities and hate crimes against the scheduled castes and scheduled tribes.	15. Whoever does any act with such intention or knowledge, and under such circumstances that, if he by that act caused death, he would be guilty of murder, shall be punished with imprisonment of either description for a term which may extend to ten years, and shall also be liable to fine.
(e)	**Whether chargeshave been framed (mention YES orNO)**	13.No	14.No	15.No
(f)	**If answer against (e) above is YES, then give the date on which charges were framed**	13.Not Applicable	14.Not Applicable	15.Not Applicable
(g)	**Whether anyAppeal/ Application for revision has beenfiled against the proceedings (Mention YES or NO)**	13.No	14.No	15.No

(a)	**FIR No. with name and address ofPolice Stationconcerned**	16. F.I.R No. 143/2023 Narasaraopet Rural PS	Not Applicable	Not Applicable
(b)	**Case No. with Name of the Court**	16. Not Applicable	Not Applicable	Not Applicable
(c)	**Section(s) ofconcerned Acts/Codes involved(give no. of the Section, e.g.Section…….of IPC,etc.).**	16.U/s.420,467,474,457, 380 r/w 34 of IPC	Not Applicable	Not Applicable
(d)	**Brief description ofoffence**	16. Whoever has in his possession any document or electronic record, knowing the same to be forged and intending that the same shall fraudulently or dishonestly be used as genuine.	Not Applicable	Not Applicable
(e)	**Whether chargeshave been framed (mention YES orNO)**	16. No	Not Applicable	Not Applicable
(f)	**If answer against (e) above is YES, then give the date on which charges were framed**	16. Not Applicable	Not Applicable	Not Applicable
(g)	**Whether anyAppeal/ Application for revision has beenfiled against the proceedings (Mention YES or NO)**	16. No	Not Applicable	Not Applicable

నేడు మాచర్లలో చంద్రబాబు పర్యటన

ప్రజాశక్తి-మాచర్ల

రాష్ట్ర మాజీముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు శుక్రవారం మాచర్లలో పర్యటించనున్నారు. చంద్రబాబునాయుడు మధ్యాహ్నం 2.30 గంటలకు మాచర్లకు చేరుకొని రోడ్‌షో నిర్వహించి, 3 గంటలకు స్థానిక పాత కూరగాయల మార్కెట్ వద్ద ప్రధాన రహధారిపై ఏర్పాటు చేసిన సభలో ప్రసంగిస్తారు. చంద్రబాబునాయుడు పోల్గొనే సభకు భారీగా జనసమీకరణకు టీడిపి శ్రేణులు ఏర్పాట్లు చేస్తున్నారు.

నిఘా నేత్రాల నడుమ పోలింగ్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట పట్టణంలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో బయట లోపల మరియు పోలింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాలలో నిఘా నేత్రాలు ఏర్పాటు చేశామని 2వ పట్టణ సిఐ ఆవుల భాస్కరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల సందర్భంగా వివాదాలకు పాల్పడిన వారిని గుర్తించి కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుపెట్టుకొని మసులు కోవాలని తెలిపారు.

తాగు, సాగునీటి సమస్యలను పరిష్కరిస్తా

ప్రత్తిపాడు వైసిపి అభ్యర్థి బలసాని కిరణ్ కుమార్

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవ్వాలంటే ప్రత్తిపాడు నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గెలవాలని వైసిపి నాయకులు తెలిపారు. గురువారం బలసాని గెలుపును కోరుతు నియోజకవర్గంలో పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. జగన్మోహన్ రెడ్డి పేదలకు అందజేసిని సంక్షేమ పథకాలు జగన్ గెలుపొందితేనే అమలు అవుతాయని తెలిపారు. టిడిపి కూటమి అధికారం లోకి వస్తే సంక్షేమ పథకాలు పేదలకు అందవని ప్రచారంలో నాయకులు తెలిపారు. ఇంటింటింకి కరపత్రాలు పంపిణీ చేశారు. అవ్వ తాతలకు, మళ్లీ ఇంటింటికి పెన్షన్ రావాలంటే జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవ్వాలని వారు కోరారు. బుధవారం ప్రత్తిపాడు నియోజకవర్గ పరిధిలోని గుంటూరు రూరల్ రెడ్డిపాలెం లో జరిగిన బలసాని కిరణ్ కుమార్ ప్రచార యాత్ర విజయోత్సవ ర్యాలీలో బలసాని కిరణ్ కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలో తాగు, సాగు నీటి సమస్యను పరిష్కరిస్తామన్నారు. 13న జరిగే ఎన్నికలలో ఎంపీ అభ్యర్థిగా కిలారి రోశయ్యను ఒకటో నంబరు, ఎమ్మెల్యే అభ్యర్థిగా బలసాని కిరణ్ కుమార్ తనకు రెండో నెంబర్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

పేటలో పాగా వేసేదెవరు?

వైసిపిలో చాపకిందనీరులా అసమ్మతి - టిడిపిలో సమన్వయం లోపం

గోపిరెడ్డి - చదలవాద మధ్య ముఖాముఖి పోటీ

గెలుపోటములను ప్రభావితం చేయనున్న కాంగ్రెస్‌పార్టీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట అసెంబ్లీ ఎన్నిక ఫలితం సర్వత్రా ఆసక్తికరంగా మారింది. ఇప్పటికే రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన వైసిపి అభ్యర్థి గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మూడో సారి గెలిచి హ్యాట్రిక్ కొట్టాలని ఉబలాటపడుతున్నారు. గోపిరెడ్డిపై పోటీ చేసి 2019లో ఓడిపోయిన టిడిపి అభ్యర్థి చదలవాడ అరవిందబాబు ఈసారి ఎలాగైనా గెలిచి గోపిరెడ్డి స్పీడుకు కళ్లెం వేయాలని ప్రయత్నిస్తున్నారు. 1952 లో నరసరావుపేట నియోజకవర్గం ఏర్పడిన తరువాత ఇప్పటికీ 15 పర్యాయాలు అసెంబ్లీ ఎన్నికలు జరగగా రెండు సామాజిక వర్గాల వారే ఆధిపత్యం వహిస్తున్నారు. 1952 అసెంబ్లీ ఎన్నికల్లో మాజీ ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానంద రెడ్డి సోదరుడు కాసు వెంగళ రెడ్డి పై కెఎంపి పార్టీ తరఫున నల్లపాటి వెంకటరామయ్య చౌదరి 4574 ఓట్ల అధిక్యంతో విజయం సాధించి ఆంధ్ర రాష్ట్ర తొలి సభాపతిగా పనిచేశారు. 1955లో నల్లపాటి వెంకటరామయ్య చౌదరి కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసి సిపిఐ అభ్యర్థి కె.రంగారావుపై వరుసగా రెండోసారి 1263 వేల ఓట్లతో విజయం సాధించారు. 1962 లో చిలకలూరిపేట మండలం కమ్మవారి పాలెం గ్రామానికి చెందిన చాపలమడుగు రామయ్య చౌదరి గెలుపొందారు. 1967లో జరిగిన ఎన్నికల్లో స్వతంత్ర పార్టీ అభ్యర్థి కొత్తూరు వెంకటేశ్వర్లుపై మాజీ ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి విజయం సాధించారు. కొత్తూరు వెంకటేశ్వర్లు 1962, 1967, 1972 ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా 1978 ఎన్నికల్లో జనతా పార్టీ అభ్యర్థిగా వరుసగా 4 పర్యాయాలు పోటీ చేసి ఓటమి పాలయ్యారు. 1983 వరకు నరసరావుపేట నియోజకవర్గం కాసు కుటుంబానికి కంచుకోటగా ఉంది. 1983 లో టిడిపి ఆవిర్భావం అనంతరం ఎన్టీఆర్ పిలుపుతో రాజకీయాల్లోకి ప్రవేశించిన డాక్టర్ కోడెల శివప్రసాదరావు 1983లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించారు. అప్పటినుండి 1999 వరకు ఐదు సార్లు డాక్టర్ కోడెల శివప్రసాదరావు గెలుపొందారు. 2004, 2009లో కాంగ్రెస్ నుంచి కాసు వెంకట కృష్ణారెడ్డి కోడెల శివప్రసాదరావుపై పోటీచేసి విజయం సాధిం చారు. 2014 ఎన్నికల్లో టిడిపి పొత్తుతో బిజెపి నరసరావుపేటలో పోటీ చేయగా బిజెపి అభ్యర్థి డాక్టర్ నలబోతు వెంకటరావుపై వైసిపి అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి విజయం సాధించారు. 2019 ఎన్నికల్లో 2వ సారి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి టిడిపి అభ్యర్థి చదలవాడ అరవిందబాబుపై 32 వేల ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. మొత్తంగా వైద్య వృత్తి నుంచి వచ్చిన శివప్రసాదరావు ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. డాక్టర్ గోపిరెడ్డి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. టిడిపి అభ్యర్థి డాక్టర్ అరవిందబాబు ఈసారి గెలిచి అసెంబ్లీలోకి అడుగు పెట్టాలని గట్టి ప్రయత్నం చేస్తున్నారు. టిడిపిలో సమన్వయలోపం ఉండగా, వైసిపిలో అసమ్మతి చాపకింద నీరులాగా కొనసాగుతోంది. ఇరువురి మధ్య పోరు పోటా పోటీగానే సాగుతుంది. తనకు ఒక్క ఛాన్స్ ఇవ్వాలని సేవ చేసే అవకాశం కల్పించాలని ఓటర్లకు అరవింద బాబు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో తమ పార్టీకి ఉన్న స్థిరమైన ఓటు బ్యాంకుతో పాటు తాను చేసిన అభివృద్ధి పనులే తనను గెలిపిస్తాయని గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ధీమాగా ఉన్నారు. ప్రభుత్వ వ్యతిరేకతతో పాటు టిడిపికి పెరిగిన సానుకూలతతో తాను గెలుస్తానని అరవిందబాబు చెబుతున్నారు. అయితే ఇండియా కూటమి అభ్యర్థిగా కాంగ్రెస్ నుంచి పోటీ చేస్తున్న షేక్ మహబూబ్ భాష వైసిపి, టిడిపి అభ్యర్థుల విజయావకాశాలను ప్రభావితం చేయనున్నారు. బిజెపితో పొత్తు వల్ల టిడిపికి రావాల్సిన మైనార్టీ ఓట్లు కాంగ్రెస్ అభ్యర్థి భాషా కైవసం చేసుకునే అవకాశం ఉంది. అలాగే వైసిపికి సానుకూలంగా ఉండే మైనార్టీల నుంచి కొంత చీలిక వచ్చి భాషాకు కొన్ని ఓట్లు పొంద గలిగితే వైసిపికి నష్టం కల్గవచ్చునంటున్నారు. మొత్తంగా కాంగ్రెస్ అభ్యర్థి భాషా కూడా ఇద్దరి విజయావకాశాలను ప్రభావితం చేయనున్నారు.



నియోజకవర్గ చరిత్ర

సం	విజేత	ప్రత్యర్థి	మెజార్టీ
1952	నల్లపాటి వెంకట్రామయ్య - కెఎంపిపి	కేవి రెడ్డి - కాంగ్రెస్	4,574
1955	నల్లపాటి వెంకట్రామయ్య -కాంగ్రెస్	కె రంగారావు - సిపిఐ	12,063
1962	చాపలమడుగు రామయ్య చౌదరి - కాంగ్రెస్	కొత్తూరి వెంకటేశ్వర్లు - స్వతంత్ర	2,656
1967	కాసు బ్రహ్మనందరెడ్డి - కాంగ్రెస్	కొత్తూరి వెంకటేశ్వర్లు - స్వతంత్ర	13,699
1972	దొండేటి కృష్ణారెడ్డి - కాంగ్రెస్	కొత్తూరి వెంకటేశ్వర్లు - స్వతంత్ర	14,587
1978	కాసు వెంకటకృష్ణారెడ్డి - కాంగ్రెస్	కొత్తూరి వెంకటేశ్వర్లు - జనత	6,905
1983	డాక్టర్ కోడెల శివప్రసాద్ - టిడిపి	బి సుబ్బారెడ్డి - కాంగ్రెస్	14,557
1985	డాక్టర్ కోడెల శివప్రసాద్ - టిడిపి	కాసు వెంకటకృష్ణారెడ్డి- కాంగ్రెస్	2,064
1989	డాక్టర్ కోడెల శివప్రసాద్ - టిడిపి	ఎం రాధాకృష్ణమూర్తి - కాంగ్రెస్	9,155
1994	డాక్టర్ కోడెల శివప్రసాద్ - టిడిపి	దొడ్డా బాల కోటిరెడ్డి - కాంగ్రెస్	9,300
1999	డాక్టర్ కోడెల శివప్రసాద్ - టిడిపి	కాసు వెంకట కృష్ణారెడ్డి - కాంగ్రెస్	14,306
2004	కాసు వెంకటకృష్ణారెడ్డి - కాంగ్రెస్	కోడెల శివప్రసాద్ - టిడిపి	15,495
2009	కాసు వెంకటకృష్ణారెడ్డి - కాంగ్రెస్	కోడెల శివప్రసాద్ - టిడిపి	5,971
2014	డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి - వైసిపి	నలబోతు వెంకటరావు - బిజెపి	15,766
2019	డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి - వైసిపి	చదలవాడ అరవిందబాబు - టిడిపి	32,277

డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి
వైఎస్ఆర్‌సిపి అభ్యర్థి

ండాక్టర్ చదలవాడ అరవిందబాబు
తెలుగుదేశం పార్టీ అభ్యర్థి

షేక్ మహబూబ్ భాషా
కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి

పోలింగ్ ఏర్పాట్లపై కమిషనర్ సమీక్ష

ప్రజాశక్తి-గుంటూరు

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఈనెల 13న జరగనున్న పోలింగ్‌కు ఏ సమస్యలు లేకుండా అవసరమైన చర్యలు ప్రణాళికాబద్ధంగా తీసుకోవాలని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కీర్తి చేకూరి అధికారులను ఆదేశించారు. గురువారం జిఎంసి ప్రధాన కార్యాలయంలోని రిటర్నింగ్ అధికారి ఛాంబర్‌లో పోలింగ్ రోజు చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ఏసీ కాలేజిలో మెటీరియల్ పంపిణీ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో సెక్టార్ అధికారుల వారీగా కేటాయించిన పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ రోజు ఏ సమస్యలు లేకుండా పటిష్ట

అధికారులకు సూచనలు చేస్తున్న నగర కమిషనర్

చర్యలు తీసుకోవాలన్నారు. ప్రదానంగా ఏఈలు తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో సిసి కెమెరాలు, పిడిఎంఎస్ యాప్ వినియోగం, ఉదయం 5 గంటలకల్లా మాక్ పోలింగ్, సాంకేతిక సమస్యల పరిష్కారం, పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతుల ఏర్పాటు ప్రణాళికాబద్ధంగా చేపట్టాలన్నారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీలోని స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు చేపట్టాల్సిన ఏర్పాట్లను పూర్తి చేయాలని ఈఈని ఆదేశించారు. పోలింగ్‌కు ముందు రోజు ఉదయం నుండి పోలింగ్ మెటీరియల్ పంపిణీ చేస్తామన్నారు. ఏసి కాలేజిలో మెటీరియల్ పంపిణీకి అవసరమైన టేబుల్స్ ఏర్పాటును పట్టణ ప్రణాళిక అధికారులను, ట్రాన్స్‌పోర్ట్, సిబ్బందికి భోజన సదుపాయాలను ఇంజినీరింగ్ అధికారులను అడిగి తెలుసుకొని, సమస్యలు తలెత్తకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. కార్యక్రమాల్లో ఏఆర్ఓలు సునీల్‌కుమార్, భీమరాజు, ప్రదీప్‌కుమార్, డిప్యూటీ కమిషనర్ వెంకట కష్ణయ్య, ఎంహెచ్ఓ మధుసూదన్, ఈఈ సుందర్రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

FORMAT C-1

DECLARATION ABOUT CRIMINAL CASES

As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : **KESAVA REDDY YENUMALA, Flat No-211, HEMASRI PRIDE APPARTMENT, 8th WARD, KIDA SCHOOL OPPOSITE, MACHERLA, PALNADU DISTRICT. ANDIIRA PRADESH - 522426**

Name of political party : **TELUGU RAJADHIKARA SAMITI PARTY**

(Independent candidates should write "Independent" here)

Name of Election : APLA - GENERAL ELECTION - 2024

Name of Constituency : **101 - MACHERLA**

I, **KESAVA REDDY YENUMALA,** (name of candidate), a candidate for the above-mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal case

Sl. No.	Name of Court	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1	ADDL JUNIOR CIVIL JUDGE, MACHERLA	FIR No. 31/2024 Macherla Town P.S Macherla Town Pulnadu District	PENDING	143,144,147,324,307 r/w 149 IPC Alleging the accused formed an unlawful assembly, armed with iron rods, bike fork rods, sticks, stones and attacked the complainant.

(B) Details about cases of conviction for criminal offences

Sl. No.	Name of Court & date(s) of orders(s)	Description of offence(s) & punishment imposed	Maximum Punishment Imposed
1	Nil	Not Applicable	Not Applicable

Sd/- **KESAVA REDDY YENUMALA**

ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టండి

ప్రజాశక్తి తెనాలి :సార్వత్రిక ఎన్నికలలో ధన ప్రవాహానికి అడ్డుకట్ట వేయాలని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని జై భారత్ జాతీయ కార్యదర్శి లోక్ నాథ్ పిలుపునిచ్చారు స్థానిక రామ లింగేశ్వరపేట దేవి చౌక్ ప్రజా ఉద్యమాల నిర్మాణ కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో 'ధనస్వామ్యాన్ని బద్దలు కొట్టాలని, ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టాలనని', 'నోటుకు ఓటు అమ్ముకోవడం పశువుతో సమానం' పోస్టర్లను ఆవిష్కరించారు. జస్ట్ ఓట్ క్యాంపెనింగ్ లో భాగంగా నిర్వహించిన సమావేశంలో లోక్ నాథ్ మాట్లాడుతూ సామాన్యులు, అణగారిన వర్గాలు ఎన్నికల్లో లో పోటీ చేయలేని పరిస్థితి ఉందన్నారు. ఎన్నికలలో పోటీ చేయడం పెత్తందారులు బడా బాబుల హక్కుగా మారిందన్నారు. ఈ పరిణామాలను అడ్డుకోవాలన్నారు. ప్రజా ఉద్యమాల ఐక్య సంఘటన నాయకులు ఆర్ శివ ప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికల్లో ధన ప్రభావానికి, నాయకుల ప్రలో భాలకు వ్యతిరేకంగా జై భారత్ చేస్తున్న పోరాటానికి మద్దతు తెలిపారు. సమావేశంలో నందూరి నారాయణ రావు, ముస్లిం రివల్యూషనరి కో కన్వీనర్ రెహమాన్, జైభారత్ జస్ట్ ఓట్ రాష్ట్ర కార్యదర్శి మీసాల రాము, ఒంగోలు జిల్లా కన్వీనర్ సలార్, తిరుపతి జిల్లా చీఫ్ కన్వీనర్ విజయ్ కుమాం పాల్గొన్నారు..

ఎదురెదురుగా ఢీకొన్న బస్సులు

ప్రజాశక్తి-తాడేపల్లి :సీతానగరం రైల్వే ట్రాక్ మలుపు వద్ద రెండు బస్సులు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ప్రాణనష్టం జరగకపోవడంతో బస్సులోని వారు ఊపిరిపీల్చుకున్నారు. ఉండవల్లి సెంటర్ నుంచి బోటుయార్డు పక్కగా రైలు బ్రిడ్జి కిందగా బైపాస్‌రోడ్డు వెళ్లే దారిలో ఈ ఘటన చోటుచేసుకుంది. బోటుయార్డు వద్ద ఉన్న మలుపు ప్రమాదాలకు నిలయంగా మారింది. అమరావతి నుంచి విజయవాడ వెళ్తున్న 301 నెంబర్ సిటీ బస్సు గుంటూరు హెడ్‌క్వార్టర్స్ నుంచి సిఎం బందోబస్తుకు వస్తున్న పోలీస్ వాహనాన్ని ఢీకొంది. ప్రమాదక రమైన ఈ మలుపు వద్ద 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో వాహనాలు వెళ్తున్నాయి. స్పీడుబ్రేకర్ల పై ఆర్అండ్‌బి అది కారులు దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. గురువారం జరిగిన ఘటనలో పోలీసు వాహనం ముందు భాగం పూర్తిగా దెబ్బతింది. 301 నెంబర్ సిటీబస్సు డ్రైవర్‌కు స్వల్ప గాయాల య్యాయి. అతన్ని వెంటనే మణిపాల్ ఆసుపత్రికి తరలించారు. ఎవరికీ ఏమీ కాకపోవడంతో ఊపిరిపీల్చుకున్నారు.

భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం

ప్రజాశక్తి-గుంటూరు

సిఐటియు అనుబంధ గుంటూరు నగర భవన నిర్మాణ కార్మిక సంఘం, డొంకరోడ్ జోన్ ఆధ్వర్యంలో స్థానిక సంజీవయ్య నగర్ మెయిన్ రోడ్డులో ఉచిత మంచినీటి చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని సంఘం తూర్పు కమిటీ ప్రధాన కార్యదర్శి పి దీవెనరావుతో కలిసి సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాసరావు గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ న్యూ గుంటూరు రైల్వే స్టేషన్ నుండి మహాత్మా గాంధీ ఇన్నర్ రింగ్ రోడ్డు వరకు ఈ రహదారిలో వాహనదారులు, పాదచారులు నిత్యం సంచరిస్తూ ఉంటారని, ఈ వేసవిలో వారికి త్రాగటానికి ఎక్కడా నీరు చలివేంద్రాలు లేవన్నారు. ఉష్ణోగ్రతలు 46, 47 డిగ్రీలు ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్న నేపథ్యంలో ప్రయాణికుల దాహం తీర్చడానికి భవన నిర్మాణ కార్మికులు మంచినీటి చలివేంద్రాన్ని ప్రారంభించటం శుభ పరిణామం అన్నారు.కార్యక్రమంలో జోన్ కమిటీ అధ్యక్షులు సీతయ్య, కమిటీ సభ్యులు సత్యనారాయణ, సారథి,రాజు, గాబ్రెల్, ప్రేమనందం, ఈసూబ్ తదితరులు పాల్గొన్నారు

బోరుగడ్డ అనిల్ కుమార్‌పై కేసు

ప్రజాశక్తి - తుళ్లూరు

ఎన్నికల విధులకు ఆటంకం కలిగించడంపై వైసిపికి చెందిన బోరుగడ్డ అనిల్ కుమార్ పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎన్నికల అధికారి,హౌసింగ్ ఏఈ ఎ గోపికృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనిల్ కుమార్ పై కేసు నమోదు చేశామని తుళ్లూరు సిఐ సుభాని గురువారం తెలిపారు. బోరుగడ్డ అనిల్ కుమార్ బుధవారం రాత్రి 11 గంటల సమయంలో కొంతమంది అనుచరులతో కలిసి కారుల్లో తుళ్లూరు వైపు వస్తుండగా అయ్యన్న చెరువు సమీపంలో ఉన్న పెట్రోల్ బంక్ వద్ద ఎ ఎస్ ఐ ప్రసాద్, హౌసింగ్ ఏఈ గోపికృష్ణ, కానిస్టే బుల్ వి నాగేశ్వరరావు, మహిళా కానిస్టేబుల్ బి లక్ష్మి దేవి ఎన్నికల విధుల్లో భాగంగా తనిఖీల నిమిత్తం కారులను నిలిపివేశారు. దీంతో అనిల్ కుమార్ కారు దిగి విధుల్లో ఉన్న ఎ ఎస్ ఐ ప్రసాద్ తో వాగ్వివాదానికి దిగాడు.నా కారునే ఆపుతావా.. తేలుస్తా.. అంటూ బెదిరించాడని, ఫిర్యాదులో పేర్కొన్నారు. విధులకు ఆటంకం కలిగించిన అనిల్ కుమార్, మరి కొంత మంది అతని అనుచరులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు. దీంతో పోలీసులు అనిల్ కుమార్ పై ఐపిసి 353,506,324 రెడ్ విత్ 34 కింద కేసు నమోదు చేయడం జరిగిందని సిఐ సుభాని గురువారం తెలిపారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
DISPUTE NO.160/2023

Between:
M/S.MARGADARSI CHIT FUND (P) LTD., NARASARAOPET. REP BY ITS FOREMAN/BR.MANAGER ... DISPUTANT
AND
MR.D.TIRUPATIRAYUDU AND OTHERS ... OPPONENTS

TO
OPPONENT NO.6:
MRS.SHAIK TAHERA, W/O.SK.SUBHANI, OCC:BUSINESS, R/O. D.NO.21-1-62, RAMANAGAR COLONY, BURAMPET, NARASARAOPET.

Please take notice that the above dispute is filed against Opponent No.6 of you and 5 others for recovery of Rs.3,57,929/- (Rupees THREE LAKHS FIFTY SEVEN THOUSAND NINE HUNEDRED AND TWENTY NINE ONLY) and the same is posted to 16-05-2024 for the appearance of you i.e., Opponent No.6 before the Deputy Registrar of Chits, Narasaraopet, O/o.District Registrar, Narasaraopet at 10.30 A.M., if you failed to attend the O/o.Deputy Registrar of Chits, on that day the matter will be heard and decided exparte basis on the material available.

(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, NARASARAOPET)
G.V.SUBRAHMANYAM
ADVOCATE FOR DISPUTANT

Format C-1

(For candidate to publish in Newspapers, TV)

Declaration about Criminal cases :

(As per the judgment dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : Galla Madhavi W/o. Galla Rama Chandra Rao, 25-11-6, Block A104, Palm Springs, GT Road, ITC Opposite, R.Agraharam, Guntur-522004.

Name of Political Party : Telugu Desam Party
(Independent candidates should write "Independent" here)

Name of Election : General Elections – 2024

Name of constituency : 94-GUNTUR WEST

I **Galla Madhavi** (Name of Candidate) a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents :

(A) Pending criminal cases :

S.No.	Name of the Court	Case No. and dated	Status of case(s)	Section(s) Acts concerned and brief description of offences
1	5th Additional Civil Judge Court, Guntur	102, 2024, Arundelpet Police station, Guntur	Under Investigation	143, 341, 290, 188, 171-H, 171-E r/w 149 IPC Unlawful assembly, Disobedience to order duly promulgated by public servant, public nuisance & wrongful restraining
2	Special Judicial First Class magistrate for excise, Guntur	120/2024, Pattabhipuram Police Station, Guntur	Under Investigation	143, 341, 290, 188, 171-H, 171-E r/w 149 IPC Unlawful assembly, Disobedience to order duly promulgated by public servant, public nuisance & wrongful restraining
Nil	Nil	Nil	Nil	Nil

(B) Details about cases of conviction for criminal offences :

S.No.	Name of court & date(s) of order (s)	Description of offence(s) & punishment imposed	Maximum punishment imposed
1	Not applicable	Not applicable	Not applicable
2	Not applicable	Not applicable	Not applicable
3	Not applicable	Not applicable	Not applicable

Sd/- Galla Madhavi, 94- GUNTUR WEST

ప్రజాశక్తి 10
శుక్రవారం 10 మే 2024

Format C-1
(for candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases

(As per the judgment dated 25th September 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation &Ors. Vs. Union of India &Anr.)

Name and Address of Candidate : **Sri MOHAMMED NASEER S/o.Abdul munaf, Aged 44, Door No:78-8-531, 1st line Ahmed Nagar, Lalapeta, Guntur Urban, Guntur District., A.P, Pin : 522003.**
Name of Political Party : **Telugu Desam Party**
Name of Election : **Election to the Legislative Assembly**
Name of Constituency : **95 - GUNTUR EAST ASSEMBLY CONSTITUENCY**

I, **Sri MOHAMMED NASEER**, a candidate for the above-mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

Sl. No.	Name of Court	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1	Not Applicable -Charge Sheet not filed	FIR No.407/2023 ARUNDELPETA Police Station, Guntur	Under Investigation Charge Sheet notfiled	Section 183, 341, 143, 147, R/W149IPC Whoever, being entrusted with property as a carrier, wharfinger or warehouse-keeper, commits criminal breach of trust, in respect of such property, shall be punished with imprisonment of either description for a term which may extend to seven years, and shall also be liable to fine.
2	Not Applicable -Charge Sheet not filed	FIR No.163/2024 LALAPETA Police Station, Guntur	Under Investigation Charge Sheet notfiled	SECTION171H,188,186,R/W34IPC No police officer or other person in authority shall offer or make, or cause to be offered or made, any such inducement, threat or promise as is mentioned in section 24 of the Indian Evidence Act, 1872 (1 of 1872).
3	Not Applicable -Charge Sheet not filed	FIR No.924/2021 TADEPALLI Police Station, Guntur	Under Investigation Charge Sheet notfiled	SECTION 341, 188, 269, 127, 271, R/W34IPC 3EDA, 51DMA 2005 Disobedience to order duly promulgated by public servant. (iv) Section 34 of IPC : Acts done by several persons in furtherance of common intention. (v) Section 127 (A) (1) of RP Act: Restrictions on the printing of pamphlets, posters, etc.,. Violating the rules of Model Code of Conduct
4	Not Applicable -Charge Sheet not filed	FIR No.448/2021 old Guntur Police Station, Guntur	Under Investigation Charge Sheet notfiled	SECTION 341,353,147,R/W149IPC120(B) IPC (Whoever commits house-trespass shall be punished with imprisonment of either description for a term which may extend to one year, or with fine which may extend to one thousand rupees, or with both.
5	Not Applicable -Charge Sheet not filed	FIR No. 309/2020 kothapet Guntur Police Station, Guntur	Under Investigation Charge Sheet notfiled	SECTION 143, 283, 341, 353, 188, 269, R/W 34 IPC 51 DMA 2005 3EDA1897 Whoever attempts to commit suicide and does any act towards the commission of such offence, shall be punished with simple imprisonment for a term which may extend to one year or with fine or both."
6	Not Applicable -Charge Sheet not filed	FIR No.1017/2020 Arundelpeta Guntur Police Station, Guntur	Under Investigation Charge Sheet notfiled	Criminal SECTION 341, 188, 269, 27, 271, R/W34IPC 388 51DMA 2005 appeal is filed under Section 374 of the Cr.P.C. against the judgment of conviction and sentenced dated 02.06.2010 passed by the Ist Additional Sessions Judge, West Nimad, Mandleshwar in Sessions Trial No.46/2010, whereby the appellant has been convicted for the offence punishable under Section 302 of the Indian Penal Code and sentenced to undergo Life Imprisonment along with fine of Rs.1,000/-. With default clause to further undergo six months' rigorous imprisonment.
7	Not Applicable -Charge Sheet not filed	FIR No.789/2021 Nagarampalem Guntur Police Station, Guntur	Under Investigation Charge Sheet notfiled	SECTION 789, 143, 272, 273, 188, 353, R/W149 IPC Nothing is an offence which is done by any person who is justified by law, or who by reason of a mistake of fact and not by reason of a mistake of law in good faith, believes himself to be justified by law, in doing it.
8	Not Applicable -Charge Sheet not filed	FIR No.360/2023 Lalapeta Guntur Police Station, Guntur	Under Investigation Charge Sheet notfiled	SECTION 143, 144, 341, 290, 186, 188, 285, 504, 553, R/W 149 IPChoever conveys any person beyond the limits of 1 [India] without the consent of that person, or of some person legally authorised to consent on behalf of that person, is said to kidnap that person from

(B) Details about case of Conviction for Criminal Offences

Sl. No.	Name of the Court & date(s) of order(s)	Description of offences(s) & punishment imposed	Maximum Punishment Imposed.
NIL	**NIL**	**NIL**	**NIL**

In the case of election to council of state or election to legislative council by MLAs, mention the election concerned in place of name of constituency.

Sd/- MOHAMMED NASEER

మంగళగిరిలో నారా లోకేష్ కుటుంబ సభ్యుల ప్రచారం

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి నియోజకవర్గంలో ప్రజా మద్దతు యువనేత లోకేష్ కే ఉందని, భారీ మెజార్టీతో గెలుపుఖాయమని నారా లోకేష్ కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. నారా లోకేష్ కు మద్దతుగా మంగళగిరి పట్టణం 16,18 వార్డుల్లో వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ కూటమి అభ్యర్థులను గెలిపించాలని, సూపర్-6 కార్యక్రమాలను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నందమూరి సుహాసిని మాట్లాడుతూ మే 13న జరిగే ఎన్నికల్లో ప్రతి ఓటు అమూల్యమైందని పేర్కొన్నారు. ప్రజల భవిష్యత్ తో పాటు వారి పిల్లల భవిష్యత్ బాగుండాలంటే కూటమి ప్రభుత్వం విజయం సాధించాలన్నారు. చంద్రబాబునాయుడు విజన్ అందరికీ తెలుసుని, సైబరాబాద్‌ను నిర్మించిన ఘనత ఆయనకే దక్కుతుందున్నారు. కూటమి ని గెలిపించాలని, అప్పుడే యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలతో పాటు ప్రజలకు మెరుగైన సంక్షేమం, అభివృద్ధి ఫలాలు అందుతుందన్నారు. మంగళగిరిలో కూటమి అభ్యర్థి నారా లోకేష్, ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ ను గెలిపించాలని ప్రజలను కోరారు. ఎన్టీఆర్ మనవడు గారపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ మంగళగిరి నియోజకవర్గంలో నారా లోకేష్ కు మద్దతుగా కుటుంబ సభ్యులందరం మూడు రోజులుగా ఎన్నికల ప్రచారం చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో గారపాటి లోకేశ్వరి, నందమూరి మాధవి మణి, కంఠమనేని శ్రీనివాస్ ప్రసాద్, డి.కవిత ప్రసాద్, డి ప్రసాద్, గౌరినేని చంద్ర, గౌరినేని శాంతి, వల్లూరిపల్లి దుర్గాప్రసాద్, వల్లూరిపల్లి శారద, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

పల్లెవెలుగు బస్సులో పల్నాడు జిల్లా కలెక్టర్

ఓటర్లంతా ఓటేయాలని ప్రయాణికులకు అవగాహన

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్లెవెలుగు బస్సులో ప్రయాణించి పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ ఓటు హక్కు పై ప్రయాణికులకు అవగాహన కల్పించారు. గురువారం పల్నాడు జిల్లా కలెక్టర్ ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ నరసరావుపేట ఆర్టీసీ బస్టాండ్‌లో డ్రైవర్లు, కండక్టర్లు మరియు ఇతర సిబ్బందిలో స్వీప్ యాక్టివిటీ, ఓటు హక్కు పై అవగాహన కల్పించారు. అనంతరం సత్తెనపల్లి పల్లె వెలుగు బస్సులో ప్రయాణించి ప్రయాణికులతో ముచ్చటించి సంతోషం వ్యక్తపరిచారు. ప్లకార్డులు ప్రదర్శించి ఓటు హక్కు పై అవగాహన కల్పించారు.

గల్లా మాధవి గెలుపునకు కృషి : పవన్ కల్యాణ్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు పశ్చిమ టిడిపి అభ్యర్థి గల్లా మాధవి, ఆమె భర్త రామచంద్రరావు గురువారం మంగళగిరిలోని జనసేన రాష్ట్ర కార్యాలయంలో ఆపార్టీ అధినేత పవన కల్యాణ్‌ను కలిశారు.తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించారు. టిడిపి గెలుపునకు జనసేన పూర్తి సహకారాన్ని ఇస్తుందని, ఈమేరకు జనసేన నాయకులు, కార్యకర్తలకు స్పష్టమైన సూచనలు ఇచ్చామని పవన్ కల్యాణ్ తెలిపారు. జనసేన కార్యకర్తల మాధవి ప్రచారంలో చురుగ్గా పాల్గొనాలని, రాబోయే రెండు రోజులు ప్రచారంలో పాల్గొని విజయానికి కృషి చేయాలని పవన్ కల్యాణ్ సూచించారు. గుంటూరు పశ్చిమలోని వైసిపి నాయకులు గెలిచిన తరువాత జనసేనలోకి వస్తారనే ప్రచారాన్ని పవన్ కల్యాణ్ ఖండించారు. ప్రస్తుతం వైసిపి నాయకులను ఎవ్వరినీ తానుపార్టీలోకి ఆహ్వానించడం లేదన్నారు.

నాగేశ్వరరావుకు సాహిత్య సేవా పురస్కారం

ప్రజాశక్తి తెనాలి : పట్టణానికి చెందిన కవి, రచయిత ఆళ్ల నాగేశ్వరరావు విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ సాహిత్య పురస్కారం అందుకున్నారు. గురువారం ఆయన వెల్లడించిన వివరాలు ప్రకారం తెలంగాణా రాష్ట్రానికి చెందిన సాహితీ బందావన జాతీయ వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 7న విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతోత్సవాలలో భాగంగా ఇరు తెలుగు రాష్ట్రాలలో సాహితీ రంగంలో విశేష కృషి చేస్తున్న కవులను గుర్తించి, వారికి విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ సాహిత్య పురస్కారాలను వర్చువల్ గా ప్రదానం చేశారని, దానిలో భాగంగానే ఆలా నాగేశ్వరరావుకు పురస్కారం లభించినట్లు చెప్పారు. ఈ మేరకు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు నెల్లుట్ల సునీత, ప్రధాన కార్యదర్శి పి. తరుణ్, సంస్థ గౌరవ సలహాదారులు డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి , తెలంగాణా సాహిత్య అకాడమీ పూర్వ కార్యదర్శుల సంతకాలతో కూడిన ప్రశంసా పత్రాన్ని ఆళ్ళ అందుకున్నారు.

'ముస్లిములకు మంచి జరగాలంటే జగన్ సిఎం కావాలి'

ప్రజాశక్తి - క్రోసూరు

ముస్లిములకు మంచి జరగాలంటే సిఎం జగన్‌వల్లే సాధ్యమని కర్నూలు ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ అన్నారు. క్రోసూరులో గురువారం నిర్వహించిన ముస్లిముల ఆత్మీయ సమావేశంలో వైసిపి పెదకూరపాడు ఎమ్మెల్యే అభ్యర్థి నంబూరు శంకరరావుతో కలిసి పాల్గొని మాట్లాడారు. పెదరకూరపాడు నియోజకవర్గంలో ముస్లిమ్ జనాభా అధికంగా ఉన్న గ్రామాల్లో షాదీఖానాలు, కమ్యూనిటీ హాల్స్ నిర్మించడంతో పాటు సంక్షేమ పథకాల అమలులో పెద్దపీట వేశారన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా శంకరరావును, ఎంపీగా అనిల్ కుమార్ యాదవ్‌ను గెలిపించాలని కోరారు. నంబూరు శంకరరావు మాట్లాడుతూ గత ఐదేళ్లలో నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమం చూడాలని, మంచి చేసే వారిరిని ఎన్నుకుంటే భవిష్యత్తు బాగుంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ జమీలా గపూర్, అబ్దుల్ ఖాదర్, అడ్డి ముస్తఫా, బాజీ, షబ్బీర్ పాల్గొన్నారు.

'రాజధానినిని నాశనం చేసిన జగన్'

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

రాష్ట్ర రాజధాని అమరావతిని జగన్మోహన్‌రెడ్డి నాశనం చేసుకుంటున్నారని ఎన్‌డిఎ కూటమి తరుపున సత్తెనపల్లి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. మండలంలోని కంటెపూడి, నందిగామ గ్రామాల్లో నరసరావుపేట ఎంపి అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయులు సోదరి రుద్రమదేవితో కలిసి లక్ష్మీనారాయణ గురువారం ఎన్నికల ప్రచారం చేశారు. వైసిపికి ఓటు వేస్తే జీవించే హక్కు కోల్పోయినట్లేననీ అన్నారు. రాజధాని రైతుల ఉసురు వైసిపికి తగులుతుందని, అమరావతి రైతులకు అన్నదాతలు అండగా ఉన్నారని అన్నారు. గోదావరి పెన్నా నదుల అనుసంధానంతో సత్తెనపల్లి ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని చెప్పారు. మీ బిడ్డల భవిష్యత్తు కోసం కూటమిని గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యేగా తనకు, ఎంపీగా శ్రీకృష్ణదేవరాయులుకు ఓటేయాలని కోరారు.

ప్రతిభావంతుడైన పేద విద్యార్థికి సాయం

ప్రజాశక్తి - యడ్లపాడు

మండల కేంద్రమైన యడ్లపాడులోని నారాయణ స్కూల్‌లో 10 తరగతి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణుడైన పేద విద్యార్థి సయ్యద్ అక్బర్ అలీకి, అదేపాఠశాలలో 2022 వరకు చదివి అనారోగ్యంతో మృతి చెందిన చెరుకుమిల్లి గౌతమ్ కుమార్ జ్ఞాపకార్థం తల్లిదండ్రులు రూ.5వేల ఆర్థిక సాయాన్ని గురువారం అందజేశారు. పాఠశాలలో జరుగుతున్న వేసవి శిక్షణ శిబిరంలో ఈ మొత్తాన్ని ప్రిన్సిపాల్ సి.హెచ్ సృజన ద్వారా అందించారు. కార్యక్రమంలో శిబిరం నిర్వాహకులు ఎన్.కాళిదాసు, బ్రహ్మం మాస్టారు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గెలుపుపై ధీమాగా అభ్యర్థులు

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పెరిగిన ప్రచార జోరు..



పోలింగ్ సమీపిస్తున్న నేపథ్యంలో గురజాల నియోజకవర్గంలో అభ్యర్థులు ప్రచారం జోరు పెంచారు. పల్నాడు జిల్లాలో గురజాల నియోజకవర్గం పెద్ద నియోజకవర్గం. 2,72,152 లక్షలు ఓట్లు ఉండగా వీరిలో పురుషలు ఓట్లు 1,32,492, మహిళల ఓట్లు 1,39,618, ఇతరులు ఓట్లు 42 ఉన్నాయి. టిడిపి నుండి వరసగా 7వ సారి నామినేషన్ ధాఖాలు చేసిన ఎన్‌డిఎ కూటమి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు గురజాల నియోజకవర్గంలో ఇప్పటికి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. గత ఎన్నికల్లో ఓడిపోయినా ఈసారి జనసేన కూడా తోడవడం, వైసిపి నుండి విభేదించిన ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి కూడా యరపతినేని విజయానికి కృషి చేస్తుండడంతో యరపతినేని గెలపుపై కొంత ధీమాగా ఉన్నారు. ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి గతంలో గురజాల నియోజకవర్గం నుండి రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2019లో వైసిపి అధిష్టానం ఆదేశాలు మేరకు గురజాల సీటును కాసుకు అప్పజెప్పి కాసు మహేష్ రెడ్డి గెలుపుకు కృషి చేశారు. గురజాల, దాచేపల్లి, పిడుగురాళ్ల పట్టణం మండలాలు ఎక్కువ మెజార్టీ వస్తుందని టిడిపి నాయకులు భావిస్తున్నారు. గత ఐదేళ్ల వైసిపి పాలనతోపాటు స్థానిక ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అవినీతీ తమకు విజయాన్ని తెచ్చిపెడుతుందని యరపతినేని శ్రీనివాసరావు అంటున్నారు. గురజాలకు ప్రత్యేక మేనిఫెస్టోనూ ప్రకటించారు.

మరోవైపు అభివృద్ధి, సంక్షేమం చేశాము కాబట్టి తామే మళ్లీ గెలవబోతున్నామని వైసిపి అభ్యర్థి కాసు మహేష్‌రెడ్డి మరింత ధీమాగా ఉన్నారు. పిడుగురాళ్లకు 100 ఎంబిబిఎస్ సీట్లతో మెడికల్ కళాశాల తెచ్చామని, ఇది పూర్తయితే 1000 పడకలతో వైద్యశాల కూడా అందుబాటులోకి వస్తుందని, గురజాల, దాచేపల్లిను నగర పంచాయితీలుగా చేశామని, పిడుగురాళ్ల బైపాస్‌ను పూర్తి చేశామని, ప్రధాన రహదారిని విస్తరించామని, పట్టణంలో 8 వేలకుపైగా ఇంటింటికి కృష్ణ నీరు అందిచామని చెబుతున్నారు. నియోజకవర్గంలో రూ.217 కోట్లతో 57 గ్రామాలకు కృష్ణానది నీరు అందించనున్నట్లు చెబుతున్నారు. దీనికితోడు గత ఎన్నికల్లో జనసేన నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటి చేసిన చింతలపూడి శ్రీనివాసరావు ప్రస్తుతం వైసిపిలో చేరారు. ఈ నేపథ్యంలో గత ఎన్నికల్లో 28 వేల మెజార్టీతో గెలుపోందిన తాను మళ్లీ గెలిచి తీరుతానని భావిస్తున్నారు.

దేశం కోసం ఇండియా వేదిక అభ్యర్థులకు ఓటేయండి

ప్రజాశక్తి - క్రోసూరు

దేశాన్ని, రాజ్యాంగాన్ని మనువాద బిజెపి, మోడీ ప్రభుత్వం బారిన నుండి కాపాడుకోవడానికి ఎన్నికల్లో ఇండియా వేదిక అభ్యర్థులకు ఓటేయాలని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రవిబాబు అన్నారు. స్థానిక ఆమంచి భవన్‌లో గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పదేళ్లలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ హయాంలో దేశ సంపదను కొల్లగొట్టి కార్పొరేట్లకు దోచిపెట్టిందని అన్నారు. ఇదే క్రమంలో ఆకలి సూచీలో, నిరుద్యోగంలో, రైతు ఆత్మహత్యల్లో దేశం మరింత దిగజారిందని చెప్పారు. వ్యవసాయాన్ని కార్పొరేట్లకు అప్పగించడానికి మోడీ ప్రభుత్వం తెచ్చిన వ్యవసాయ నల్ల చట్టాలను వ్యతిరేకిస్తూ రైతులు చేసిన పోరాటం ఫలితంగా ఇచ్చిన ఏ ఒక్క హామీనీ కేంద్రం నెరవేర్చలేదన్నారు. లేబర్ కోడ్‌లను తెచ్చి కార్మిక వర్గాన్ని యజమానుల వద్ద బానిసలుగా మారుస్తున్నారని విమర్శించారు. రాష్ట్రానికి ఇచ్చిన హామీలను విస్మరించడంతోపాటు విశాఖ ఉక్కును అమ్ముతామంటున్నారని, రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తున్నారని, అయినా బిజెపితో రాష్ట్రంలోని వైసిపి, టిడిపి, జనసేన అంటకాగుతున్నాయని దుయ్యబట్టారు. ల్యాండ్ టైటిల్ యాక్టర్‌ను రద్దు చేస్తామని చెబుతున్న టిడిపి, జనసేన అధినాయకులు ఆ చట్టాన్ని తయారు చేయాలని చెప్పిన బిజెపితో ఆ మాట ఎందుకు చెప్పించడం లేదని ప్రశ్నించారు. రాష్ట్ర రాజధాని అమరావతేనని, దాని నిర్మాణానికి నిధులిస్తామని మోడీతో చంద్రబాబు ఎందుకు చెప్పించలేపోతున్నారని నిలదీశారు. మైనార్టీల పట్ల బిజెపి విద్వేషానికి టిడిపి, జనసేన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ అంశాలను ప్రజలు ఆలోచించాలని, ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని కోరారు. పెదకూరపాడు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పమిడి నాగేశ్వరరావు, నరసరావుపేట ఎంపీ అభ్యర్థి గర్నెపూడి అలెగ్జాండర్ సుధాకర్‌ను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో క్రోసూరు, అచ్చంపేట మండలాల సిపిఎం కార్యదర్శులు టి.హనుమంతరావు, ఆర్.వెంకటేశ్వర్లు, క్రోసూరు గ్రామ కార్యదర్శి చిలక యేసయ్య పాల్గొన్నారు.

పత్రికా ప్రకటనలపై ముందస్తు అనుమతి తీసుకోవాలి : పల్నాడు కలెక్టర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఈ నెల 12, 13 తేదీల్లో పోలింగ్ రోజు, పోలింగ్‌కు ముందు రోజు పత్రికల్లో వేసే ప్రకటనలకు పోటీ చేసే అభ్యర్థులు రెండ్రోజులు ముందుగా మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ (ఎంసిఎంసి) ధ్రువీకరణ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని పల్నాడు జిల్లా ఎన్నికలాధికారి, జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ అన్నారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన జారీ చేశారు. పత్రికల యాజమాన్యాలు కూడా సదరు ఎంసిఎంసి ధ్రువీకరణ ముందస్తు అనుమతి లేకుండా తమ పత్రికల్లో రాజకీయ పార్టీల, అభ్యర్థుల ప్రకటనలు ప్రచురించరాదని కోరారు. పోటీ చేసే అభ్యర్థి, పార్టీ తరపున వేరొక సంస్థ లేదా వేరే వ్యక్తి ఇచ్చే వాటికి కూడా ఇది వర్తిస్తుందని పేర్కొన్నారు.

ముస్లిముల సంక్షేమం టిడిపితోనే సాధ్యం

ఇమామ్, మౌజన్‌లతో లావు శ్రీకృష్ణదేవరాయలు ఆత్మీయ సమావేశం

మాట్లాడుతున్న లావు శ్రీకృష్ణదేవరాయలు

ప్రజాశక్తి - నరసరావుపేట

ముస్లిములకు సంక్షేమ పథకాలు టిడిపితో సాధ్యమని ఎన్‌డిఎ కూటమి తరుపున నరసరావుపేట టిడిపి ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. పట్టణంలోని రావిపాడు రోడ్డులోని ఓ ఫంక్షన్ హాలులో ఇమామ్, మౌజన్‌ల ఆత్మీయ సమావేశం గురువారం నిర్వహించారు. శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ ఈ ప్రాంతానికి ఎవరైతే మంచి చేస్తారో వారికి మాత్రమే బలం చేకూరుస్తామని ముస్లిమ్ మత పెద్దలు ముందుకొచ్చారన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక ముస్లిములకు బడ్జెట్‌లో ప్రతి సంవత్సరం రూ.1000 నుంచి రూ.1500 కోట్లు కేటాయిస్తామన్నారు. పేద ముస్లిములకు రూ.5 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు అందజేయడంతో పాటు దుల్హన్ పథకం ద్వారా షరతులు లేకుండా రూ.లక్ష అందిస్తామని చెప్పారు. ముస్లిమ్ యువతకు విద్య, ఉద్యోగాల్లో 4 శాత రిజర్వేషన్‌పై కట్టుబడి ఉంటామన్నారు. అర్హులైన ఇమామ్, మౌజన్‌లు అందరికీ గౌరవ వేతనం అందజేస్తామని, విదేశీ విద్య పథకాన్ని కొనసాగిస్తామన్నారు. ఒక్కోషాదీ ఖానా నిర్మాణానికి రూ.10 లక్షలు కేటాయించి మొత్తం 50 షాదీ ఖానాలను నిర్మిస్తామని చెప్పారు. మసీదుల పునర్నిర్మాణానికి అవసరమైన నిధులను కేటాయిస్తామన్నారు. ప్రతి రంజాన్‌కు ముస్లిం సోదరులకు తోఫా అందిస్తామన్నారు.

మైనార్టీల ప్రాణాలు తీసిన జగన్‌రెడ్డి : అరవిందబాబు

పట్టణంలోని ఓ కళ్యాణ మండపంలో ముస్లిముల ఆత్మీయ సమావేశం గురువారం నిర్వహించిన ఎన్‌డిఎ కూటమి తరుపున టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడారు. అబ్దుల్ సలాం, మిస్బా లాంటి మైనార్టీల ప్రాణాలు బలిగొన్న జగన్‌రెడ్డికి ఓటేస్తే మిగిలిన వారి ప్రాణాలకు గ్యారెంటీ ఉంటుందా? అని ప్రశ్నించారు. రంజాన్ తోఫా, దుకాన్ మకాన్, షాధీఖానాల నిర్మాణం, మసీదుల నిర్మాణానికి నిధుల కేటాయింపుతో చంద్రబాబు మైనార్టీలకు అండగా నిలిచారన్నారు. అయితే ఆ పథకాలన్నింటినీ వైసిపి రద్దు చేసిందన్నారు. ఢిల్లీలో కేంద్రానికి మద్దతిచ్చి, గల్లీలో కేంద్రాన్ని విమర్శించే జగన్‌రెడ్డి లాంటి అవకాశవాదుల్ని ఓడించాలన్నారు. కార్యక్రమంలో కె.విజయ్ కుమార్ పాల్గొన్నారు.

సమస్యాత్మక గ్రామాల్లో ఎస్పీ పర్యటన

ప్రజాశక్తి - నకరికల్లు

ఓటర్లు తమ ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా వినియోగించుకునేలా పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు చేసినట్లు పల్నాడు జిల్లా ఎస్పీ బిందుమాధవ్ చెప్పారు. మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన కుంకులగుంట, చేజర్ల, గ్రామాల పోలింగ్ కేంద్రాలను, భద్రత ఏర్పాట్లను ఆయన గురువారం పరిశీలించారు. ఎస్సీ కాలనీలో స్థానికులతో మాట్లాడి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికలలో ఏవైనా గొడవలు జరిగితే 9440796184 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఎస్పీ వెంట ఎస్‌బి సిఐ ప్రభాకర్, సీసీ కోటేశ్వరావు, ఎస్సై రాంబాబు ఉన్నారు.

2037 ఓట్లు నమోదు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

2037 మంది పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకున్న కానున్నట్లు సత్తెనపల్లి నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వి.మురళీకృష్ణ గురువారం తెలిపారు. సత్తెనపల్లిలో ఆయన మాట్లాడుతూ చవరి రోజైన గురువారం 52 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ఉపాగించుకున్నారని చెప్పారు. సత్తెనపల్లి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పెలిసిటేషన్ సెంటర్‌ను ఎత్తివేస్తున్నట్లు ప్రకటించారు.

అమెరికా యూనివర్సిటీలతో ఎఎన్‌యు ఎంఒయు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయాన్ని అమెరికాలోని టెక్సస్ వెస్లీయాన్ విశ్వవిద్యాలయం ఇంటర్నేషనల్ అడ్మిషన్ కోఆర్డినేటర్ జూలిస్మిత్ బృందం గురువారం సందర్శించారు. విశ్వవిద్యాలయంలోని సైన్స్ కళాశాలలోని కంప్యూటర్ సైన్స్ విభాగాన్ని పరిశీలించారు. అక్కడ స్మార్ట్ క్లాస్ రూమ్ లు , లేబరేటరీలు, ఇతర సదుపాయాలను పరిశీలించారు. విభాగంలో ఉన్న 200 కెపాసిటీ కంప్యూటర్ ల్యాబ్‌ను పరిశీలించారు. ఫార్మసి, ఫిజిక్స్, బుద్దిస్ట్ స్టడీస్ విభాగా లను సందర్శించి విదేశీ విద్యార్థులతో మాట్లాడారు. అంతర్జాతీయ విద్యార్థుల వసతి గృహం సందర్శించి అక్కడ సదుపాయాలను విద్యార్థుల నుంచి అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ తో సమావేశమయ్యారు. అమెరికా లోని లెటర్నియో యూనివర్సిటీ లో కంప్యూటర్ సైన్స్ కోర్సు చదవడానికి నాగార్జున విశ్వవిద్యాలయం విద్యార్థులకు ఉన్న అవకాశాన్ని వివరించారు. అందులో భాగంగా రెండు విశ్వవిద్యాలయాల మధ్య విద్యార్థులు, అధ్యాపకుల పరస్పర విద్య, పరిశోధన మీద కలిసి పని చేయనున్నారు. విద్యార్థులు సగం కోర్సును ఎఎన్‌యులో చదివి మిగిలిన కోర్సును ఆ విశ్వవిద్యాలయాలలో పూర్తి చేసుకునే అవకాశం ఉన్నట్లు ప్రొఫెసర్ గుజ్జు చెన్నారెడ్డి తెలిపారు. ఎంఒయు మూడేళ్లపాటు ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థులు కంప్యూటర్ సైన్స్‌లో క్లౌడ్ కంప్యూటర్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మిషన్ లెర్నింగ్, సైబర్ సెక్యూరిటీ, డేటా అనలిటిక్స్ వంటి విభాగాలలో ఆయా విశ్వవిద్యాలయాలలో చదువుకునే అవకాశం లభిస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఆయా విశ్వవిద్యాలయాల నాగార్జున విశ్వవిద్యాలయ విద్యార్థులకు స్కాలర్ షిప్స్ అందించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. జూలీస్మిత్ విశ్వవిద్యాలయంలో విద్యా పరిశోధనలకు మంచి వాతావరణ ఉందన్నారు. కార్యక్రమంలో రెక్టర్ ఆచార్య పి. వరప్రసాద్ మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి. కరుణ, విదేశీ విద్యార్థుల విభాగం డైరెక్టర్ ప్రొఫెసర్ జి. చెన్నారెడ్డి, పీజీ పరీక్షల కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఉదయ కుమార్, దూరవిద్య కేంద్రం డైరెక్టర్ డాక్టర్ నాగరాజు, సిడిసి డిన్ ప్రొఫెసర్ కె.మధుబాబు, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ప్రమీల రాణి, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

వెయ్యి మంది ఓటర్లు దాటిన పోలింగ్ కేంద్రాల్లో లైట్లు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

వెయ్యి మంది ఓటర్లు దాటిన పోలింగ్ కేంద్రాల్లో లైటింగ్ సదుపాయం ఏర్పాటు చేసుకోవాలని అధికారులను పల్నాడు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికలాధికారి ఎల్.శివశంకర్ ఆదేశించారు. ఈ మేరకు రిటర్నింగ్ అధికారులతో పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో నుండి గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఎన్నికల ఖర్చులకు సంబంధించి బిల్లులను ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలన్నారు. రెండో శని, ఆదివారాలు సెలవులు ఉన్నందున శుక్రవారం లోపల పోలింగ్ పర్సనల్ అందజేసే నిధులను డ్రా చేసుకోవాలని సూచించారు. పోలింగ్ సమయంలో విద్యుత్ అంతరాయం జరిగితే ప్రత్యామ్నాయంగా జనరేటర్ సదుపాయాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈవీఎంల డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. జిపిఎస్ డివైస్‌ను ప్రైవేటు వాహనాలకు అనుసంధానం చేశారా? లేదా వివరాలు అడిగి తెలుసుకున్నారు. రిజర్వ్ ఈవీఎంలను క్రమ పద్ధతిలో వినియోగించాలన్నారు. స్ట్రాంగ్ రూములను తెరిచేటప్పుడు, మూసేటప్పుడు విధిగా లాగ్ రిజిస్టర్‌లో నమోదు చేయాలని చెప్పారు. ఇతర జిల్లాలకు సంబంధించిన పోస్టల్ బ్యాలెట్‌లను సెక్రటేరియట్‌లోని సెంట్రల్ ఎక్స్చేంజికి నిర్ణీత సమయంలో పంపించాలన్నారు. బీఎల్వోలకు నిబంధనల మేరకు అవసరమైన నగదును అందజేయలన్నారు.

గురజాల నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక మేనిఫెస్టో

కూటమి తరుపున టిడిపి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు

ప్రజాశక్తి-పిడుగురాళ్ల :గురజాల నియోజకవర్గం అభివృద్ధికి ఎప్పుడూ కృషి చేస్తానని, ప్రత్యేకంగా సూపర్ 6 పేరుతో మ్యానిఫెస్టో ఏర్పాటు చేశామని ఎన్‌డిఎ కూటమి తరుపున టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. గురజాల నుండి వరసగా 7వ సారి పోటీ చేస్తున్నానని, ప్రజలు మూడుసార్లు తనను గెలిపించారని అన్నారు. 40 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్న తాను అభివృద్ధి చేశానేగాని ప్రజలను ఇబ్బందులు పెట్టలేదని, అవినీతి చేయలేదని అన్నారు. వైసిపి పాలనలో అరాచకాలు పెరిగాయని, అక్రమ మైనింగ్ వల్ల నియోజకవర్గంలో 8 మంది చిన్నారలను చనిపోయారని, 11మందిని హత్య చేశారని, టిడిపి నాయకులపై అక్రమంగా కేసులు పెట్టారని అన్నారు. మాచవరం మండలం పిన్నెల్లిలో 50 కుంటుబాలు వైసిపి అరాచకాలు తట్టుకోలేక ఊరు వదిలి వెళ్లిపోయాయని చెప్పారు.

గురజాల అభివృద్ధికి ప్రత్యేకంగా సూపర్ 6 పథకాలు

గురజాల కేంద్రంగా పల్నాడు జిల్లా ఏర్పాటుకు కృషి, ఒక్కో కుటుంబానికి ఒక్కో గ్యాస్ సిలిండర్, హజ్‌యాత్రకు వెళ్లే ముస్లిములకు రూ.లక్ష సాయం, వేళంగిని వెళ్లే క్రైస్తవులకు బస్సు సదుపాయం, చంద్రన్న బీమా కింద రూ.10 లక్షలు ఇచ్చేలా నియోజకవర్గంలోని లక్షన్నర మందికి ఉచితంగా బీమా సదుపాయం, జాబ్‌మేళాల ద్వారా 15 వేల మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు.

చట్ట సభలకు కమ్యూనిస్టులను గెలిపించండి

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేసే వరకూ పోరాటం : సిపిఎం అభ్యర్థి జొన్నా శివశంకరరావు - సిపిఎం శ్రేణుల విస్తృత ప్రచారం

దుగ్గిరాల ప్రచారంలో మాట్లాడుతున్న జొన్నాశివశంకరరావు

పెనుమాకలో ప్రచారం

మంగళగిరిలో ప్రచారం

దుగ్గిరాలలో ప్రచారం

ప్రజాశక్తి - దుగ్గిరాల : వ్యవసాయ రంగంలో భూ యజమానిహక్కు పరాధీనమయ్యే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేసేంత వరకు పోరాడుతామని ఇండియన్ బ్లాక్ తరపున మంగళగిరి నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న సిపిఎం అభ్యర్థి జొన్న శివశంకర్ అన్నారు మండలంలోని ఈ మని గ్రామంలో గురువారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ చట్టాన్ని టిడిపి వైఎస్ఆర్సిపి రెండు పార్లమెంట్లో బలపరిచాయన్నారు. భూమి యజమాని తన భూమి తనదని నిరూపించుకోవాలంటే హైకోర్టును ఆశ్రయించి ఉంటుందని ఇటువంటి రైతు వ్యతిరేక చట్టాలను వ్యతిరేకిస్తున్నాం అన్నారు. రైతుల కోసం పేదప్రజల కోసం కష్టపడే పార్టీ సిపిఎం అని తమ వద్ద డబ్బు సంచులు లేవు చందా ఇచ్చి ఓటు వేయమని అడగటానికి వచ్చామన్నారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఆళ్ళ రామకృష్ణారెడ్డికి జగన్తో మంచి సంబంధాలు ఉన్నాయి. దుగ్గిరాల ఈమని రోడ్డును ఎందుకు వేయించలేకపోయారని ఎద్దేవా చేశారు. ఎన్నికల్లో అసెంబ్లీకి తనను పార్లమెంటుకు సిపిఐ అభ్యర్థి జంగాల అజయ్ కుమార్ ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ నాయకలు కె.రాంబాబు సిపిఎం రాష్ట్ర నాయకులు కె ఉమామహేశ్వరరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎన్ భావన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి మంగళగిరి :మంగళగిరి పట్టణంలోని 21, 22 వార్డుల్లో సిపిఐ ఆధ్వర్యంలో, ఒకటో వార్డు, 29వ వార్డులోని టిప్పర్ల బజార్లో సిపిఎం ఆధ్వర్యంలో జొన్న శివశంకరరావును, జంగాల అజయ్ కుమార్ లను గెలిపించాలని కోరుతూ గురువారం సాయంత్రం ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు నందం బ్రహ్మేశ్వర రావు, ఏ ప్రభాకర్, గంజి వెంకయ్య, మోహన్ రావు, సిన్ని సత్యనారాయణ, ఒకటో వార్డులో సిపిఎం నాయకులు పి. బాలకష్ణ, టి శ్రీరాములు, గోలి. దుర్గాప్రసాద్, ఎస్ కోటేశ్వరరావు, కుర్ర ఏడుకొండలు, ఎస్ విజయలక్ష్మి, ఎస్ నరసింహారావు, పాల్గొన్నారు.

మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గానికి సిపిఎం తరపున పోటీ చేస్తున్న జొన్న శివశంకర్ విజయాన్ని కాంక్షిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో గురువారం మంగళగిరి పట్టణ టాటా మ్యాజిక్ ఆటో స్టాండ్ లో ఆటో కార్మికులను కలిసి సిపిఎం అభ్యర్థికి ఓటేయాలని కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆలిండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు నన్నపనేని శివాజీ ప్రసంగించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు టి శ్రీరాములు, ఆటో యూనియన్ నాయకులు రాజా, రమేష్, షేక్ కాజా, టాటా మ్యాజిక్ ఆటో స్టాండ్ యూనియన్ నాయకులు నవీన్ కుమార్, కొండలు పాల్గొన్నారు.

కాంగ్రెస్, సిపిఐ పార్టీల మద్దతుతో ఇండియా బ్లాక్ వేదిక తరపున బరిలోకి దిగుతున్న సిపిఎం పార్టీ మంగళగిరి నియోజకవర్గ అభ్యర్థి జొన్న శివశంకరరావు ను గెలిపించుకుంటామని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి యువజన కాంగ్రెస్ మంగళగిరి నియోజకవర్గ అధ్యక్షులు తాయి సుధీర్ స్పష్టం చేశారు. కాపు జేఏసీ కాపు జాగతి నాయకులు సంయుక్తంగా గురువారం మంగళగిరి లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాయి శ్రీనివాసరావు, తాయి సుధీర్ లను మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాలతో వారిని సత్కరించారు. జొన్న శివశంకర్ విజయానికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా తాయి సుధీర్ మాట్లాడుతూ, జొన్న శివశంకర్ రావు ఎన్నికల ప్రచారానికి ప్రజల నుంచి ఇంతటి స్పందన లభిస్తుందని తన ఊహించలేదని అన్నారు. ఈనెల 10వ తేదీన శుక్రవారం జరగనున్న బైక్ ర్యాలీలో తాను కూడా వంద మందితో కలిసి హాజరవుతానని తెలిపారు. కాపు జెఏసి నాయకులు కాపు జాగతి జిల్లా నాయకులు జొన్న రాజేష్,నాయకులు దాసరి దుర్గా మల్లేశ్వరరావు, సింగంషెట్టి సాయి సందీప్,గాజుల సురేష్,తాడికొండ వాసు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్ : రాష్ట్రం అభివృద్ధి పథంలో నడిపించాలంటే పేదలకు న్యాయం జరగాలంటే కమ్యూనిస్టులను చట్టసభలకు పంపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు పేర్కొన్నారు. మండలం లోని చినకాకానిలో గురువారం మంగళగిరి ఎంఎల్‌ఎ అభ్యర్థి జొన్న శివశంకర్ రోడ్ షో నిర్వహించారు. గ్రామంలో ప్రధాన రహదారుల్లో ర్యాలీ గా ప్రచారం చేస్తూ ఓట్లను అభ్యర్థించారు. చిన్న కాకాని గ్రామంలో జొన్నకు మహిళలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు, ఎంఎల్‌ఎ అభ్యర్థి జొన్న శివశంకర్, సీపీఐ నాయకులు యార్లగడ్డ వెంకటేశ్వరరావు లు మాట్లాడుతూ ప్రజా సమస్యల పట్ల అవగాహన కలిగిన ప్రజలతో ఉండి నిత్యం పోరాటం చేసే ఎర్రజెండా పార్టీలను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. యార్లగడ్డ సుబ్బారావు కాలనీ, దీన దయాల్ నగర్ లో ఎంతోమంది పేదలకు భూ పంపిణీ చేసిన సంగతిని గుర్తు చేశారు. ప్రజల పక్షాన పోరాడే కమ్యూనిస్ట్ పార్టీలను గెలిపించుకొని చట్టసభలకు పంపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని జంగాల, జొన్న ఓటర్లకు పిలుపునిచ్చారు. చిన్న కాకాని గ్రామ పురవీధుల్లో ప్రజలను ఓట్లు అభ్యర్థిస్తూ కమ్యూనిస్టు చేసిన ఉద్యమాలను ప్రజలకు వివరించారు. చిన్న కాకాని గ్రామంలో పేదలకు భూమి పంపిణీ చేశారనీ చెప్పారు. ప్రజల తరపున నిలబడి పోరాడే పార్టీలు అవి కమ్యూనిస్టు పార్టి లేనని ప్రజలందరూ గమనించి, ధనిక పార్టీలకు కాకుండా పేదల పక్షాన పోరాడే పార్టీలకు ఓట్లు వేయాలని ప్రజల పక్షాన నిత్యం రోడ్డు మీద నిలబడి అధికార పక్షాన్ని ప్రతిపక్షాన్ని నిలదీసి సమస్యలు పరిష్కరించడంలో కృషి చేసే ఎర్రజెండాలను గెలిపించుకోవాలని జంగాల, జొన్న ప్రజలకు తెలియజెప్పారు. చినకాకాని గ్రామంలో సిపిఎం సర్పంచ్ ఉన్న కాలంలో గ్రామంలో నాణ్యమైన సిమెంట్ రోడ్లు, వాటర్ ప్లాంట్ తీసుకురావడం, హైవే నుండి గ్రామంలోకి వచ్చే మెయిన్ రోడ్డు నాణ్యమైన వేయడం, శిథిలావస్థలో ఉన్న పంచాయతీ బిల్డింగ్ స్థానంలో కొత్త పంచాయతీ బిల్డింగ్ కట్టించడం హిందూ స్మశాన వాటిక అధునాతనంగా చేయడం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో యార్లగడ్డ సుబ్బారావు కాలనీ ఏర్పాటు చేయడం వంటి అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని చెప్పారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు, కాకుమాను నాగేశ్వరరావు, సిపిఎం నాయకులు గండికోట బాబు వర ప్రసాద్, వట్రం పూర్ణ, కాజా శివ శంకర్‌రావు, సిపిఐ నాయకులు యార్లగడ్డ వెంకటేశ్వర్రావు, జాలాది జాన్ బాబు పాల్గొని ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ప్రజాశక్తి-తాడేపల్లి :ఇండియా వేదిక బలపరిచిన మంగళగిరి నియోజకవర్గ సిపిఎం అభ్యర్థి జొన్నా శివశంకరరావు, గుంటూరు పార్లమెంట్ సిపిఐ అభ్యర్థి జంగాల అజయ్‌కుమార్‌ల విజయాన్ని కాంక్షిస్తూ పెనుమాకలో గురువారం ఇంటింటికీ తిరిగి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం.రవి మాట్లాడుతూ అభివృద్ధికి మారుపేరుగా నిలిచే కమ్యూనిస్టులకు వేసే ఓటుకు విలువ ఉంటుందన్నారు. కార్యక్రమంలో సిపిఎం రాజధాని డివిజన్ నాయకులు ఎస్‌కె ఎర్రపీరు, జి.రవిబాబు, జొన్నా దినేష్, ఎస్‌కె మీరావలి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి తాడేపల్లి రూరల్ : రాష్ట్ర విభజన అనంతరం రాష్ట్రానికి ప్రత్యేక హెూదా కల్పిస్తానని నమ్మబలికి, రాష్ట్ర హక్కులను హరించి వేసిన మతోన్మాద బిజెపిని వ్యతిరేకించాలని సిపిఎం మంగళగిరి శాసనసభ అభ్యర్థి జొన్న శివశంకరరావు అన్నారు. గురువారం రాత్రి ఎం.టి.ఎం.సి పరిధిలోని గుండిమెడ గ్రామంలో సిపిఎం శ్రేణులతో విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన రహదారుల వెంట వామపక్ష అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం శ్రేణులు కరపత్రాలు పంపిణీ చేశారు. అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకురాలు వంకాయలపాటి శివ నాగరాణి, గుంటూరు జిల్లా సిపిఎం నాయకులు బి ముత్యాలరావు, సిపిఎం తాడేపల్లి మండల నాయకులు అమ్మిశెట్టి రంగారావు, పల్లె కష్ణ, కంచర్ల సాంబశివరావు, బత్తుల సంసోను, కంచర్ల జేమ్స్, ఆరుమళ్ళ నాగిరెడ్డి, ఎస్.కె గన్, గుడివాడ సామ్యవాదం, బత్తుల వెంకటేశ్వరరావు, ప్రజానాట్యమండలి కళాకారులు తదితరులు పాల్గొన్నారు.